ప్రజాశక్తి
ఆదివారం 30 ఏప్రిల్ 2023 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

మిర్చిపై పట్టలు కప్పిన రైతులు

తడిసిన మిర్చి కల్లాలు

- నేలమట్టమైన మొక్కజొన్న
- పంగులూరు ప్రాంతంలో భారీ వర్షం
- ఆందోళన చెందుతున్న రైతులు

ప్రజాశక్తి-పంగులూరు

పంగులూరు పరిసర ప్రాంతాల్లో శనివారం మధ్యాహ్నం కురిసిన భారీ వర్షానికి మిర్చి కల్లాలు తడిసిపోయాయి. సుమారు 150 ఎకరాల్లో మొక్కజొన్న పంట నేలమట్టమైంది. అకాల వర్షం వచ్చి, మిర్చి కల్లాలు తడిసిపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందారు. శనివారం మధ్యాహ్నం కురిసిన అకాల వర్షానికి పంగులూరు మండలంలోని పంగులూరు, చిన్నమల్లవరం, కల్లంవారి పాలెం, బూదవాడ, మొదలైన గ్రామాల్లోని మిర్చి రైతులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఈ సంవత్సరం మిర్చి సాగు ప్రారంభంలో బాగానే ఉంది. ఎలాంటి చీడపీడలు ఆశించలేదు. దీంతో మంచి దిగుబడి వస్తాయని రైతులు ఆశించారు. తరువాత కురిసిన వర్షాలకు కొన్నిచోట్ల మిర్చి ఫైరు ఉరకెత్తిపోవడంతో పాటు, రకరకాల చీడపీడలు ఆశించాయి. దీంతో ఈ సంవత్సరం మిర్చి దిగుబడి బాగా తగ్గిపోయింది. ఎకరాకు 30 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుంది ఆశించే రైతులకు నిరాశ ఎదురైంది. 17 నుండి 18 క్వింటాళ్లకు మించి దిగుబడి రావటం లేదు. పైగా మిర్చి ధర కూడా ఈ కాలంలో తగ్గుతూ వచ్చింది. దీంతో రైతుల్లో నిరాశ ఎదురయింది. చివరగా మిగిలిన పంటనైనా దక్కించుకునేందుకు రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. మిగిలిన మిర్చి పంట నైనా జాగ్రత్తలు చేసి అమ్ముకునేందుకు ▶ 2లో

కోఆర్డినేటర్ పదవికి బాలినేని రాజీనామా

- అధిష్టానానికి భారీ షాక్‌గా పార్టీ వర్గాల్లో తీవ్ర చర్చ
- 'గౌరవం'పైనే మాజీ మంత్రి మనస్తాపమా?

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి పార్టీ అధిష్టానానికి షాక్ ఇచ్చారు. మరోసారి ఆయన సంచలన నిర్ణయం తీసుకున్నారు. మూడు జిల్లాల కోఆర్డినేటర్ పదవికి ఆయన రాజీనామా చేశారు. జిల్లాలోనూ నియోజకవర్గంలోనే పరిమితం కావాలనే ఆలోచనతోనే ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్‌లో ఉన్న ఆయనకు పార్టీ నేతలు ఫోన్లు చేసి అడిగారు. కోఆర్డినేటర్ బాధ్యతల నుంచి తప్పుకుంటున్నట్లే అని చెప్పారు. ఆయన ఈ పదవి నుంచి తప్పుకోవడానికి అనేక కారణాలున్నాయంటున్నారు.

కేబినెట్ విస్తరణలో ఆయన్ను తప్పించిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచే బాలినేని అధిష్టానంపై తీవ్ర అసంతృప్తితోనే ఉన్నారు. అప్పట్లో జరిగిన పరిణామాలు తెలిసినవే. ఆయన్ను బుజ్జగించే క్రమంలో మూడు జిల్లాలకు కోఆర్డినేటర్ పదవి ఇచ్చారు. నెల్లూరు, చిత్తూరు, కడప జిల్లాలకు ఆయన పార్టీ బాధ్యతలు చేపట్టారు. ఆయా జిల్లాలకు వెళ్లి పార్టీ వ్యవహారాల్లో క్రియాశీలకంగానే ఉన్నారు. ఇటీవల జిల్లాకు సిఎం జగన్ వచ్చినపుడు జరిగిన పరిణామాలు మరింత అసంతృప్తిని పెంచాయి. ప్రోటోకాల్ రగడ బాలినేనిని తీవ్ర మనస్తాపానికి గురిచేసింది. సిఎం పర్యటనలో పాల్గొనకుండా వెనుదిరిగారు. ఆఖరు నిమిషంలో అనేక నాటకీయ పరిణామాల అనంతరం ఆయన వేదికపైకి వచ్చారు. అప్పటి నుంచీ జిల్లా మంత్రి ఆదిమూలపు సురేష్‌తో దూరంగా ఉన్నారు. వైపాలెంలో చంద్రబాబు పర్యటన సందర్భంగా చోటుచేసుకున్న పరిణామాల్లోనూ బాలినేని మౌనంగా ఉన్నారు. బాలినేనికి సన్నిహితంగా ఉన్న నేతలు కూడా మౌనంగానే ఉన్నారు. దీంతో సురేష్ ఒంటరిగా మిగిలారనే చర్చ నడిచింది. రెండ్రోజుల క్రితం జరిగిన ఓ అధికారిక కార్యక్రమంలోనే ఇద్దరూ కలిశారు. అయితే శనివారం నాడు బాలినేని తీసుకున్న నిర్ణయం మళ్లీ పార్టీలో పెద్ద చర్చకు దారి తీసింది. కారణాలపై ఉత్కంఠగా చర్చ సాగుతోంది. పార్టీ నేతల్లోనూ ఆందోళన కలుగుతోంది. పార్టీలో ఏం జరుగుతుందోనన్న ఉత్కంఠ పెరుగుతోంది. కేవలం గౌరవం సమస్యతోనే బాలినేని ఈ నిర్ణయం తీసుకున్నారని సమాచారం. అధిష్టానం నుంచి తగిన ప్రాధాన్యత, గౌరవం దక్కడం లేదనే చెబుతున్నారు. ఇటీవల బాలినేని కొంత అసంతృప్తిగానే కనిపిస్తున్నారు. గడపగడపకూ కార్యక్రమంలోనూ ఆయన ఉత్సాహంగా కనిపించడం లేదు. గతంతో పోలిస్తే ముభావంగానే కనిపిస్తున్నారు. కొన్ని ఆరోపణల్లో చిక్కుకోవడం.. వాటికి సమాధానాలు చెప్పడం వంటివి కూడా జరిగాయి. ఇపుడు హఠాత్తుగా మూడు జిల్లాల పార్టీ బాధ్యతలు నుంచి తప్పుకోవడం చూస్తే ఆయనలో ఉన్న అసంతృప్తి ▶ 2లో

అప్పుల బాధ తాళలేక.. యువ రైతు ఆత్మహత్య

ప్రజాశక్తి-బల్లికురవ రూరల్

శ్రీనివాసరావు

అప్పుల బాధ తాళలేక యువ రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని గుంటుపల్లిలో శనివారం ఉదయం చోటు చేసుకుంది. గుంటుపల్లికి చెందిన రైతు మాదాల శ్రీనివాసరావు(40)కు ఎనిమిది ఎకరాల పొలం ఉంది. కొన్ని సంవత్సరాలుగా వ్యవసాయంలో వరుస నష్టాలు రావడంతో అప్పులు రూ.30 లక్షలకు చేరాయి. దీంతో అప్పులు తీర్చలేక పొలంలోనే పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఉదయం 11 గంటల సమయంలో పక్క పొలం రైతులు చూడగా.. శ్రీనివాసరావు నిర్జీవంగా పడి ఉన్నాడు. దీంతో వాళ్లు శ్రీనివాసరావు కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. మృతదేహాన్ని ఇంటికి తీసుకు రావడంతో కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. శ్రీనివాసరావుకు భార్య, ఒక కొడుకు, ఒక కూతురు ఉన్నారు.

మాట్లాడుతున్న మంత్రి రోజా

టూరిజం హబ్‌గా 'సూర్యలంక'

▶ 4లో

బిజెపికి వ్యతిరేకంగా ఉద్యమించాలి

- దేశంలో నిరుద్యోగం పెరగటానికి మోడీనే కారణం
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రమాదేవి

మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి సింగరకొండ

ప్రజాశక్తి-పంగులూరు

మోడీ ప్రజావ్యతిరేక విధానాలపై మాట్లాడకపోతే దేశ భవిష్యత్తు శూన్యమని, ప్రజలంతా ఈ సత్యాన్ని తెలుసుకొని మోడీకి, బిజెపికి వ్యతిరేకంగా ఉద్యమించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి కోరారు. 'మోడీని గద్దె దించండి.. దేశాన్ని కాపాడండి..' అనే నినాదంతో బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిరంకుశ విధానాలపై సిపిఎం, సిపిఐ, చేపట్టిన ప్రచారభేరి బహిరంగ సభ శనివారం రాత్రి పంగులూరులో జరిగింది. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ భారతదేశంలో నూటికి అరవై శాతం ప్రజలు వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారని, ఆరుగాలం శ్రమించి, ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని.. పంటలు పండించే రైతులకు, కౌలు రైతులకు, కూలీలకు శ్రమకు తగ్గ ఫలితం రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వం ప్రజలకు సమస్యలు సష్టించి, ప్రజల కష్టాన్ని ఎలా దోచుకోవాలో ఆలోచించి, వ్యవసాయాన్ని నష్టాలపాలు చేసేందుకు, రైతాంగాన్ని సంక్షోభాన్ని గురి చేసేందుకు భూములను అదానీ, అంబానీలకు కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తోందన్నారు. నూతన ఆర్థిక విధానాలు అమలులోకి వచ్చిన తరువాత ఐదు లక్షల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, ముఖ్యంగా కౌలు రైతులు ఆత్మహత్య చేసుకున్న వారిలో గణనీయంగా ఉన్నారని చెప్పారు. దేశంలో నిరుద్యోగం విపరీతంగా పెరిగిపోతుందని, అందుకు కారణం మోడీయేనని ▶ 2లో

మనోహర స్థలములలో నాకు పాలు ప్రాప్తించెను. శ్రేష్టమైన స్వాస్థ్యము నాకు కలిగెను. కీర్తనలు:- 16 :6

సంస్మరణ కూడిక

మంచితనానికి మారుపేరుగా ఎందరో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దిన వ్యక్తి లూకయ్య గారు. యు.టి.ఎఫ్ జిల్లా మాజీ కార్యదర్శిగా, జన విజ్ఞాన వేదిక నాయకునిగా, జాషువా సాహితీ సమితి చీరాల అధ్యక్షునిగా, సెయింట్ మార్క్స్ లూథరన్ జూనియర్ కళాశాల వ్యవస్థాపక సభ్యునిగా తన సేవలందించి అనేక ప్రజా ఉద్యమాలకు తన సహాయ సహకారాలు అందించిన కామ్రేడ్ పంది లూకయ్య గారు మమ్ము వీడి వెళ్లినా..
వారి జ్ఞాపకాలు మాలో పదిలమై ఉంటాయి.
వారు లేని లోటు మాకు తీరనిది. వారి ఆశయాలు,
వారి స్ఫూర్తి నిరంతరం కొనసాగిస్తామని...
వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ...

కీ.శే. కామ్రేడ్ పంది లూకయ్య గారు M.A., B.Ed.,
జననం:- 15 -12-1945 మరణం:- 28-4-2023

భార్య: SD కరుణ కుమారి
కుమారుడు : P శరత్ చంద్ర
కోడలు : P సుస్మిత
కుమార్తె : P బసంతి
అల్లుడు : M రాహుల్ దేవ్‌దత్
మనుమరాండ్రు: హావీలా దత్, హర్షితాదత్, గుణకీర్తన. మరియు
కుటుంబ సభ్యులు శ్రేయోభిలాషులు
చీరాల, బాపట్ల జిల్లా.

గమనిక :- ది 30-4-2023 ఆదివారం సాయంత్రం 7.గం.లకు బాపట్ల జిల్లా చీరాల చర్చి కాంపౌండ్ వద్ద ఉన్న మా ఇంటి దగ్గర సంస్మరణ కూడిక జరుగును కావున తెలియపరచడమైనది.

సాదాసీదాగా కౌన్సిల్ సమావేశం

ఆస్తిపన్ను కూడా వేయని స్కూల్‌కి రూ.10 లక్షల పురపాలక నిధుల ఖర్చుకు సిద్ధపడ్డ కౌన్సిల్

ప్రజాశక్తి-చీరాల

చీరాల పురపాలక సంఘం కౌన్సిల్ సమావేశం వైస్ ఛైర్మన్ బొనిగల జైసన్‌బాబు అధ్యక్షతన జరిగింది. కౌన్సిల్ సమావేశం అజెండాలో ప్రవేశపెట్టిన 30 అంశాల్లో నాలుగింటిని వాయిదా వేసి మిగతా వాటిని ఆమోదించారు. సమావేశం అజెండాలో పెట్టిన అంశాలను పరిశీలిస్తే పురపాలనలో పర్యవేక్షణ లోపం కారణంగా పాలన అడ్డదారులు తొక్కుతున్నట్లు వెల్లడవుతోంది. పురపాలక సంఘ కార్యాలయంలో ఉన్న శాఖల మధ్య సమన్వయం లేకపోవడంతో ఎవరికి వారు తమకు తోచిన విధంగా పనులు చేస్తున్నారు. ఎవరి ఇష్టం వచ్చినట్లు వారు పనులు చేస్తున్నట్లు వెళ్లడవుతోంది. మునిసిపల్ కౌన్సిల్‌లో వచ్చే అంశాలు అవి నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా లేవా అనేది కూడా చూడకుండా అంశాలు ప్రవేశపెడుతున్నారు. శనివారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో కారంచేడు రోడ్డులో వున్న ప్రైడ్ స్కూల్‌కు మంచినీటి కుళాయి కోసం పైప్‌లైన్ వేసేందుకు రూ.10 లక్షల మంజూరు కోసం కౌన్సిల్‌లో అంశాన్ని ప్రవేశపెట్టారు. అయితే 5 సంవత్సరాలకు పైగా

మున్సిపల్ కౌన్సిల్ సమావేశం దృశ్యం

సదరు స్కూల్ నడుస్తున్నటికీ నేటికీ ఆ స్కూల్ భవనాలకు మునిసిపల్ అధికారులు ఆస్తిపన్ను వేయలేదు. ఆస్తిపన్ను వేయలేదు అంటే మునిసిపల్ రికార్డుల ప్రకారం అక్కడ స్కూల్ భవనం లేనట్లే అవుతుంది. అలాంటప్పుడు రూ.10 లక్షలతో పైప్‌లైన్ వేసేందుకు మునిసిపల్ అధికారులు ఎలా సిద్ధపడ్డారో అర్థం కాదు. అసలు భవనానికి అయినా అన్ని అనుమతులు ఉన్నాయో లేదో తెలియదు. ఖాళీ స్థలం పన్ను మాత్రమే మునిసిపల్ అధికారులు సదరు స్కూల్ యాజమాన్యం నుంచి కట్టించుకుంటున్నట్లు తెలుస్తోంది. అసలు పన్ను ఎందుకు వేయలేదో ఎవరికీ తెలియదు. అంత పెద్ద స్కూల్ భవనాలు కళ్ల ముందు రోజు కనబడుతుంటే పన్ను వేయకపోగా పురపాలక సంఘ నిధులు రూ.10 లక్షలతో ప్రైవేట్ స్కూల్ కోసం తాగునీటి పైప్‌లైన్ వేస్తామంటూ కౌన్సిల్ సమావేశంలో అంశంగా తెచ్చారు. అయితే ఇవాళ ఒక స్కూల్‌కు రూ.10 లక్షల మునిసిపల్ నిధులు కుళాయి కోసం ఖర్చు చేస్తే ఇంకా ఎవరయినా ఇలా అడిగితే ఏమి చేయాలి అన్న ప్రశ్న కారణంగా ఈ అంశాన్ని వాయిదా వేశారు కాని అసలు ఆస్తిపన్ను చెల్లించని స్కూల్‌కు ఎలా ఇంత మొత్తం ఖర్చు చేసేందుకు సిద్ధమయ్యారు అనే ప్రశ్న ఏ ఒక్క కౌన్సిలర్ నుంచి రాకపోవడం విడ్డూరం. కాగా పట్టణంలో పనులు చేసేందుకు టెండర్లు వేసి ఖరారయ్యాక సదరు పనులు చేపట్టని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టాలని కౌన్సిలర్లు మామిడాల రాములు, గుంటూరు ప్రభాకరరావులు కోరారు. పట్టణంలోని పొలిమేర రోడ్డులో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన మూడు షాపు రూములకు వేసిన పన్నును రద్దు చేస్తూ ప్రవేశ పెట్టిన అంశాన్ని కౌన్సిల్ ఆమోదించింది. సమావేశంలో మునిసిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి, మున్సిపల్ ఇంజనీరు పి ఏసయ్య, టిపివో రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

'కోఆర్డినేటర్' పదవికి బాలినేని రాజీనామా

(మొదటిపేజీ తరువాయి)

తీవ్రతకు అద్దం పడుతోంది. దీనిపై కొందరు నేతలు మాట్లాడితే జిల్లాకు, నియోజకవర్గానికే పరిమితమవుదామని చెప్పినట్లు సమాచారం. ఏదేమైనా ఇప్పుడు బాలినేని తీసుకున్న నిర్ణయం పార్టీలో రానున్న కాలంలో ఎలాంటి పరిణామాలకు దారితీస్తుందోనన్న చర్చ కూడా వాడివేడిగా సాగుతోంది. మరోవైపు ఆయన అనుచరులు కూడా గందరగోళంలో పడ్డారు. ప్రస్తుతం పాలకపక్షంలో బాలినేని వ్యవహారం హాట్‌టాపిక్‌గా మారింది. అధిష్టానం ఎలా స్పందిస్తుందో చూడాలి.

తడిసిన మిర్చి కల్లాలు

(మొదటిపేజీ తరువాయి)

రైతులు సన్నద్ధమవుతున్నారు. కల్లాల్లో మిర్చిని జాగ్రత్తగా ఎండబెట్టుకొని అమ్ముకునే ప్రయత్నంలో ఉన్నారు. ఈలోపు శనివారం మధ్యాహ్నం అకాల వర్షం రైతులను ఆందోళనలు కలిగించింది. ఉదయం 12 గంటల ప్రాంతంలో వర్షం రావడంతో, రైతులు మిర్చి కల్లాలపై పట్టలు కప్పుకునేందుకు పరుగులు తీశారు. ఎక్కడ తమ కష్టం నీరు గారి పోతుందోనని ఆందోళన చెందారు. లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టి కష్టపడి పండించిన పంట, ఎక్కడ నీటి పాలవుతుందని ఆగమేఘాల మీద రైతులు పరుగులు తీసి బట్టలు కప్పారు. కొండమంజులూరులో 150 ఎకరాల్లో మొక్కజొన్న పంట నేలమట్టమైంది. మొక్కజొన్న రైతులు కూడా తీరా కోతకు వచ్చిన పంట దెబ్బతింటుందని ఆందోళన చెందారు. సుమారు గంటకు పైగా భారీ వర్షం కురవడంతో రైతుల గుండెల్లో రైళ్లు పరిగెత్తాయి.

బిజెపికి వ్యతిరేకంగా ఉద్యమించాలి

(మొదటిపేజీ తరువాయి)

అన్నారు. కేవలం అదానీని ప్రపంచంలోనే గొప్ప ధనవంతుడిగా చేసేందుకు దేశ సంపదను, సహజ వనరులను ఆయనకు దోచిపెడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ఉన్న రెండు పెద్ద పార్టీలు మోడీ భజనలోనే ఉన్నాయని, విశాఖ ఉక్కు పరిశ్రమ గురించి పట్టించుకోని రాజకీయ నాయకులు, వివేకానంద రెడ్డి హత్య గురించి ప్రతిరోజూ మాట్లాడుతూ సమస్యను పక్కదోవ పట్టిస్తున్నారని విమర్శించారు.

సిపిఎం సీనియర్ నాయకులు నాగబోయిన రంగారావు మాట్లాడుతూ వ్యవసాయాన్ని దివాలా తీయించేందుకు భూములు మొత్తాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు మోడీ పనిచేస్తున్నాడని, ఆయన విధానాలను రాష్ట్రంలో తెలుగుదేశం, వైసిపిలు కూడా వ్యతిరేకించడం లేదని విమర్శించారు. ఈ ప్రాంతంలో జరిగిన అనేక రైతాంగ ఉద్యమాలను సిపిఎం నిర్వహించి అనేక విజయాలు సాధించిందని చెప్పారు. సిపిఎం మండల కార్యదర్శి తలపనేని రామారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఎం బాపట్ల జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ మాట్లాడారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు రాయిని వినోద్‌బాబు, గుడిపాటి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ముందుగా రేపల్లె సాంబశివరావు బృందం ఆధ్వర్యంలో ఆలపించిన గేయాలు ఆలోచింపజేశాయి.

నివాళి అర్పిస్తున్న మాజీ కేంద్రమంత్రి పనబాక లక్ష్మి

సురేంద్ర కుటుంబానికి 'పనబాక' పరామర్శ

ప్రజాశక్తి-అద్దంకి: పిసిసి సభ్యులు కోరే సురేంద్రనాథ్ మాతృమూర్తి ఇటీవల మరణించగా, శనివారం పట్టణంలోని సురేంద్రనాథ్ కుటుంబ సభ్యులను కేంద్రమంత్రి పనబాక లక్ష్మి పరామర్శించారు. సురేంద్రనాథ్ తల్లి చిత్రపటానికి పూలమాలల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో ఐడిసి మాజీ డైరెక్టర్ ఎర్రమోతు నాగయ్య, మెండు నిశాంత్, రమేష్‌బాబు, హనుమంతరావు పాల్గొన్నారు.

బైక్ ర్యాలీలో పాల్గొన్న బాచిన కృష్ణ చైతన్య

జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి: కృష్ణ చైతన్య

ప్రజాశక్తి అద్దంకి

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌తోనే రాష్ట్ర ప్రజల అభివృద్ధి జరుగుతుందని రాష్ట్ర శాప్ నెట్ వర్క్ చైర్మన్ బి కృష్ణ చైతన్య అన్నారు. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం చివరి రోజు శనివారం సందర్భంగా స్థానిక బంగ్లా రోడ్ ఆర్‌అండ్‌బిలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో కృష్ణ చైతన్య పాల్గొని మాట్లాడుతూ జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన వచ్చిందని, కోటి మంది ఈ కార్యక్రమంలో పాల్గొని జగన్ మద్దతు పలికారని తెలిపారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ప్రజా సంక్షేమంను అమలు చేసి నేరుగా లబ్ధిదారులకు చేర్చిన ఘనత ఒక్క జగన్‌కే సాధ్యమయ్యిందని తెలిపారు. అనంతరం పట్టణ వైసిపి ఆధ్వర్యంలో బంగ్లా రోడ్ నుంచి ఎన్టీఆర్ నగర్‌లోని వైఎస్ఆర్ విగ్రహం వరకు జరిగిన బైకు ర్యాలీలో పాల్గొని వైఎస్ఆర్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కష్ణ చైతన్య మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అవినీతి లేని సంక్షేమ పథకాలను ప్రజల చెంతకు చేర్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎల్ ఎస్తేరమ్మ, వైస్ చైర్మన్లు, పట్టణ మరియు అన్ని మండలాల వైసిపి అధ్యక్షులు, ఎంపిపిలు, ఎంపిటిసి, సర్పంచ్‌లు, బికేసి యూత్, అభిమానులు, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సమిష్టి కృషితో విజయం

ప్రజాశక్తి-రేపల్లె

సమిష్టి కృషితో రానున్న ఎన్నిక ల్లో వైసిపి అనూహ్య విజయం సాధిస్తుందని వైసిపి పట్టణ అధ్యక్షులు గడ్డం రాధాకృష్ణమూర్తి అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం జగనన్నే మా భవిష్యత్, మా నమ్మకం నువ్వే జగన్ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఈ నాలుగు సంవత్సరాలుగా ప్రవేశ పెట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా ఉన్నాయని కొనియాడారు. మున్సిపల్ వైస్ చైర్మన్లు జి ప్రశాంత్‌కుమార్, టివికె గుప్త మాట్లాడుతూ రాష్ట్రంలో పండుగ వాతావరణం నెలకొందని అన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్షయ వ్యాధిని సమూలంగా నిర్మూలించాలి

ప్రజాశక్తి-బాపట్ల

క్షయ వ్యాధిని సమూలంగా నిర్మూలించేందుకు ఆరోగ్య కార్యకర్తలు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించాలని జిల్లా క్షయ వ్యాధి నివారణ అధికారి డాక్టర్ సివి రమాదేవి ఆరోగ్య కార్యకర్తలకు సూచించారు. శనివారం బాపట్ల పట్టణంలో ఎన్జీవో హోంలో నిర్వహించిన ప్రధానమంత్రి టిబి ముక్తి భారత్ అభియాన్ కార్యక్రమంలో జిల్లా మొత్తం 530 మంది క్షయ రోగులకు పౌష్ఠిక ఆహారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో, సాదిక్, సిహెచ్ మల్లికార్జునరావు, సూపర్‌వైజర్స్ కోటేశ్వరరావు, నరేంద్రబాబు, రియాజ్, భేరి, ధనుంజయరావు పాల్గొన్నారు

క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం అందిస్తున్న వైద్యాధికారులు

బాపట్ల జిల్లా (పాత ప్రకాశం జిల్లా) పర్చూరు (మం), అడుసుమల్లి గ్రామానికి చెందిన అడ్డగడ పృథ్వీరాజు S/o సాంబశివరావుకి చెందిన X6736754 నెంబరు గల ఒరిజినల్ పాస్ పోర్ట్ ది. 24-04-2023 న పర్చూరు సెంటర్ లోపోయినది. దొరికిన వారు ఈ క్రింది చిరునామాకు తెలియజేయ వలసినదిగా ప్రార్థన.

ఇట్లు
అడ్డగడ పృథ్వీరాజు, S/o సాంబశివరావు
డోర్ నెం. 2-134 అడుసుమల్లి (గ్రా),
పర్చూరు(మం), బాపట్ల జిల్లా
Cell : 9398521205

నేను మురారి శెట్టి విష్ణుప్రియ భర్త కందనూరి సాయి శ్రీకాంత్ పీసీ పల్లి గ్రామం, పోస్ట్ మండలం. నేను నా భర్త 17.04.2023 నా పిసిపల్లి నుండి కందుకూరుకు ఆటోలో వెళుతుండగా మార్గ మధ్యంలో నా పదవతరగతి, ఇంటర్ ఇంజనీరింగ్ ఒరిజినల్ సర్టిఫికెట్స్ ఎక్కడో జారి పడిపోయినవి. మేము ఎంత ఎతికినా కనిపించలేదు. ఎవరికైనా దొరికినచో ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

చిరునామా
ఎం విష్ణుప్రియ, భర్త కె.ఎస్.శ్రీకాంత్
ఇంటి నెంబర్ : 5-10,
పిసిపల్లి గ్రామం, పోస్ట్, మండలం
ప్రకాశం జిల్లా.
సెల్ నెంబర్ : 8861686068

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.No. 458 /2022
O.S.No. 191 /2011

1. **వేమూరి సుబ్బమ్మ**
& వగైరా - పిటిషనర్లు / వాదులు

వర్సెస్

1. **దుద్దుకూరి వెంకట లక్ష్మమ్మ**
& వగైరా - రెస్పాండెంట్స్ / ప్రతివాదులు

టు,
భోగినేని కాశయ్య, S/o రోశయ్య, నుచ్చుపొద గ్రామం, తిరగలదిన్నె మజరా, ఇనమర్ల పోస్టు, పామూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ పిటీషన్ లో మీరు ప్రతివాదిగా వున్నారు. మీరు పైకోర్టు నుండి అనేక సార్లు పిటీషనరు నోటీసులు పంపినను మీరు తీసుకోనందున శ్రీ కోర్టు వారు ఈ నోటీసును పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియ చేయమని ఉత్తర్వులు వేసి, పై నెంబర్ పిటీషన్‌ను **తేది: 04-05-2023** కి వాయిదా వేసివున్నారు. కావున ఆ దినము **ఉదయం గం॥ 10-30 ని॥లకు** పై కోర్ట్ వారి ఎదుట మీరు స్వయంగా గాని లేక మీ వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున విచారించి తీర్మానించెదరు.

వాయిదా తేదీ: 04-05-2023

(కోర్ట్ వారి ఉత్తర్వుల మేరకు)
ఇట్లు
చిడిపోతు హరికృష్ణ
న్యాయవాది, కందుకూరు

ఇఫ్ కో ద్రవ డిఏపి

ఇఫ్ కో యొక్క నానో DAP

ద్రవ ఎరువును
ప్రపంచంలో తొలిసారి
కేంద్ర హెూం మరియు
సహకార శాఖ మంత్రి గౌ. అమిత్‌షా గారు
ఢిల్లీ లో ఆవిష్కరించారు..బాటిల్ ధర రూ 600/-
ఖర్చు తక్కువ- దిగుబడి అధికం..
రైతుకు రాబడి.....

ఇఫ్ కో
3వ లైన్, భాగ్యనగర్, ఒంగోలు

కాలువల్లో పూడిక తీయించండి: మంత్రి

ప్రజాశక్తి-కొల్లూరు

రానున్న ఖరీఫ్ సీజన్‌కు కాలువల్లో పూడికలు తీయించి సిద్ధం చేయించాలని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున అధికారులను ఆదేశించారు. కొల్లూరు ఎంపీడీవో ఆఫీసులో జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులతో శనివారం సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ అర్జున్‌రావు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారు కాలువలలో పూడికలను గుర్తించి వాటిని తీసి వచ్చే సీజన్‌కు రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆయన కోరారు. ఉపాధి హామీ పనులపై శ్రద్ధ పెట్టి కొత్త పనులను గుర్తించాలన్నారు. వచ్చేది వేసవికాలం కాబట్టి కరెంటు కోతలు, నీటి సమస్యలు లేకుండా చూడాలని సంబంధిత అధికారులను సూచించారు. తాను గడప గడపకూ జగనన్న కార్యక్రమానికి వెళ్లినప్పుడు ఎక్కువమంది సొంత ఇళ్ల స్థలాలు ఉన్నవారు ఇల్లు మంజూరు చేస్తే ఇల్లు కట్టుకుంటామని చెప్పారని, అందువలన హౌసింగ్ డిపార్ట్‌మెంట్ వారు కొత్తగా ఇల్లు కట్టుకునే వారి అప్లికేషన్లు తీసుకోవాలని ఆయన చెప్పారు. తనకు తెలియకుండా హైస్కూల్‌లో వాచ్‌మెన్లను నియమించకూడదని అన్నారు.

మాట్లాడుతున్న మంత్రి మేరుగ నాగార్జున

రోడ్డు ప్రమాదంలో డ్రైవర్‌కు తీవ్రగాయాలు

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

లారీని పాల ట్యాంకర్ ఢీకొన్న ప్రమాదంలో డ్రైవర్ తీవ్రంగా గాయపడిన ఘటన మార్టూరు ఫ్లై ఓవర్ బ్రిడ్జిపై జడ్పీ హైస్కూల్ ఎదురుగా శుక్రవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. యద్దనపూడి 108 సిబ్బంది ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. చిలకలూరిపేట నుంచి అద్దంకి మండలం బొమ్మనంపాడు పాల కేంద్రానికి వెళుతున్న పాల ట్యాంకర్ డ్రైవర్ నాయుడు సుధీర్‌బాబు మార్టూరు ఫ్లై ఓవర్ బ్రిడ్జిపై ముందు వెళుతున్న లారీ టైరు పంచరు కావడంతో ఒక్కసారిగా నెమ్మదించింది. హఠాత్తుగా జరిగిన ఈ పరిణామంతో పాల ట్యాంకర్‌ను డ్రైవర్ అదుపుచేయలేక లారీని బలంగా ఢీ కొట్టాడు. ఈ ఘటనలో డ్రైవర్ సుధీర్ బాబు తీవ్రంగా గాయపడి ట్యాంకర్ కేబిన్‌లో ఇరుక్కుపోయాడు. ఒక్కసారిగా వచ్చిన పెద్ద శబ్దానికి బ్రిడ్జి కింద ఉన్న స్థానికులు ప్రమాదాన్ని గుర్తించి 108కి సమాచారమిచ్చారు. లారీలో ఇరుక్కుపోయి ఆర్తనాదాలు చేస్తున్న సుధీర్‌ను అతి కష్టంమీద బయటకు తీశారు. 108 వాహనంలో ముందుగా మార్టూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కాలు విరిగి తీవ్రంగా గాయపడిన డ్రైవర్‌ను మెరుగైన వైద్యం కోసం ఒంగోలు కిమ్స్ వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మార్టూరు పోలీసులు తెలిపారు.

పాల లారీ క్యాబిన్‌లో ఇరుక్కున్న డ్రైవర్

ప్రజల్లో జగన్‌కు ఆదరణ ఉంది

పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్త ఆమంచి కృష్ణమోహన్

ప్రజాశక్తి-పర్చూరు

జగన్ మోహన్‌రెడ్డి కార్యకర్తలను నమ్ముకుంటే చంద్రబాబు నాయుడు మీడియాను నమ్ముకున్నారని వైసీపీ పర్చూరు సమన్వయకర్త ఆమంచి కృష్ణమోహన్ విమర్శించారు. పర్చూరు అద్దంకి నాంచారమ్మ కళ్యాణ మండపంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వైసీపీ కార్యక్రమాలకు వస్తున్న ప్రజాదరణతో పార్టీ గ్రాఫ్ 5 శాతం పెరిగిందన్నారు. ప్రభుత్వం సంక్షేమంతో పాటు పలు అభివృద్ధి పనులు కూడా చేస్తోందని వివరించారు. నియోజకవర్గంలో ఇంటింటికీ తిరుగుతుంటే ఎక్కడా వ్యతిరేకత లేదని వివరించారు. అభివృద్ధి కోసమే జగన్ మోహన్‌రెడ్డి అప్పు తెచ్చారని, అవసరం లేకపోయినా చంద్రబాబు నాడు ఎందుకు అప్పు తెచ్చారో చెప్పాలన్నారు. అనంతరం పర్చూరు నుంచి కారంచేడు వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు చుండూరి రవి, ఏఎంసి ఛైర్మన్ జువ్వా శివరాం ప్రసాద్, పర్చూరు మండల కన్వీనర్ కఠారి అప్పారావు, కారంచేడు ఎంపిపి నీరుకట్టు వాసుబాబు, మాజీ ఎంపిపి కోట హరిబాబు, మల్లా శ్రీనివాసరావు, తోకల కృష్ణమోహన్, ముప్పాళ్ళ రాఘవయ్య, దండా చౌదరి, బండారు ప్రభాకర్, పఠాన్ కాలేషావలి, పోలూరి శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పర్చూరులో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న ఆమంచి

లూథరన్ చర్చి పాస్టర్ ఇంట్లో చోరీ

ప్రజాశక్తి-చీరాల

పట్టణంలోని సెయింట్ మార్క్స్ సెంటర్నరీ లూథరన్ చర్చ్ సమీపంలో ఉన్న పాస్టర్ ఇంట్లో శనివారం అర్ధరాత్రి చోరీ జరిగింది. సమాచారం అందుకున్న ఒకటో పట్టణ సీఐ వి మల్లికార్జున రావు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. పాస్టర్ జోసఫ్ కుటుంబ సభ్యులతో కలిసి రెండు రోజుల క్రితం హైదరాబాదుకు వెళ్లారు. తిరిగి శనివారం తెల్లవారుజామున ఇంటికి వచ్చారు. ఇంటి తలుపులకు వేసిన తాళాలు పగలగొట్టి ఉండడాన్ని గుర్తించి లోపలికి వెళ్లి పరిశీలించారు. ఇంట్లో బీరువా తలుపులు తెరిచి వస్తువులు చిందరవందరగా పడి ఉండటాన్ని గమనించి చోరీ జరిగిందని తెలుసుకున్నారు. అనంతరం ఇంట్లోని వస్తువులను వెతకగా బీరువాలో ఉన్న 27 సవర్ల బంగార ఆభరణాలు చోరీకి గురయ్యాయని నిర్ధారించుకున్నాడు. అనంతరం ఒకటో పట్టణ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న సిఐ మల్లికార్జునరావు సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకున్నారు. ఇంటి పరిసర ప్రాంతాలను, చోరీ జరిగిన తీరును ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం క్లూస్ టీంను పిలిపించి వేలిముద్రలను సేకరించారు. ఈ కేసును త్వరితగతిన ఛేదించి బాధితులకు న్యాయం చేస్తామని సీఐ మల్లికార్జునరావు అన్నారు.

సాంకేతికతతో సైబర్ నేరాలను అరికట్టాలి

ప్రజాశక్తి-బాపట్ల

శరవేగంతో అభివృద్ధి చెందుతున్న సాంకేతికతను జోడించి సైబర్ నేరాలను అరికట్టి ప్రజల గోప్యతను కాపాడేందుకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని నేటి ఇంజనీరింగ్ విద్యార్థులు అందిపుచ్చుకోవాలని సుప్రజా టెక్నాలజీస్ సిఈఓ చలువాది సతీష్ అన్నారు. శనివారం బాపట్ల ఉమెన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఐదు రోజులపాటు నిర్వహించిన హ్యాండ్సన్ ఇతికల్ హ్యాకింగ్ సైబర్ సెక్యూరిటీ నెక్స్ ఫాలోయడ్ బై 7హార్స్ (హక్ థన్) వర్క్ షాప్ ముగింపు కార్యక్రమానికి చలువాది ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థినులు ఇలాంటి వర్క్‌షాప్‌లో పాల్గొనడంతో కలిగే ప్రయోజనాలను వివరించారు. హాక్‌థన్ వర్క్ షాప్‌లో ప్రతిభకనపరిచిన 120 మంది విద్యార్థినులకు ప్రశంసా పత్రాలు, మెమెంటోలు అందజేశారు. కార్యక్రమంలో బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు ముప్పలనేని శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు దొప్పలపూడి రామ్మోహన్‌రావు, గెల్లి దిలీప్ కుమార్, కార్యదర్శి మానం నాగేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి కొమ్మినేని హరి పద్మ ప్రసాద్, తాళ్లూరు రామకృష్ణ, కళాశాల ప్రిన్సిపాల్ జి శ్రీనివాసరావు, కళాశాల విభాగపతులు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినులకు పాల్గొన్నారు.

శ్రీ చైతన్యలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో శనివారం గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా శింగరాయకొండ మండల విద్యాశాఖ అధికారి బి శివన్నారాయణ పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థుల ఉన్నతిలో పాఠశాల, ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల పాత్ర కూడా కీలకమైనదని ప్రస్తుతం ఉన్న తరుణంలోకి సెల్ ఫోన్‌లో ఎక్కువ సమయం గడుపుతున్న విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు కూడా శ్రద్ధ వహించాలని సూచించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ లక్ష్మణ్ మాట్లాడుతూ పాఠశాల అకడమిక్ స్టాండర్డ్స్, పాఠశాలలో నిర్వహిస్తున్న పలు కార్యక్రమాలపై విద్యా విధానాలపై తెలిపారు. అనంతరం పాఠశాల అకాడమీ శ్రీనివాసరావు కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రశంసించారు. అనంతరం ఏర్పాటు చేసిన సాంస్కృతి కార్యక్రమాలు చిన్నారుల నృత్య ప్రదర్శనలు ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల బోధన బోధనేతర సిబ్బంది, పాఠశాల ఏఓ మధు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారుల ఆటా పాటా

విలువైన జీవితాలకు ముగింపు పలకొద్దు

ప్రజాశక్తి-సంతమాగులూరు

మద్యం సేవించి వాహనాల నడిపి, తమ విలువైన జీవితాలకు ముగింపు పలకరాదని ఎస్ఐ ఎంవి శివకుమార్ ద్విచక్ర వాహనదారులకు సూచన చేశారు. శనివారం మండలంలోని ఏల్చూరు టోల్ ప్లాజా వద్ద అద్దంకి-నార్కెట్ పల్లి రహదారిపై నో యాక్సిడెంట్‌డే సందర్భంగా ద్విచక్ర వాహనదారుల రికార్డులను, లైసెన్సులను తనిఖీ చేశారు. రికార్డులు సరిగా లేని వారికి ఫైన్ వేశారు. వాహనదారులకు రోడ్డు భద్రత గురించి పలు సూచనలు ఇచ్చారు. డ్రైవింగ్ లైసెన్స్, ఆర్‌సి, ఇన్సూరెన్స్ తప్పనిసరిగా వాహనదారులకు ఉండాలన్నారు. వాహనాలు మీద ఉన్న పెండింగ్ చలానాలను త్వరగా క్లియర్ చేసుకోవాలన్నారు. లేనియెడల వాహనాలను సీజ్ చేసి కోర్టుకు పెడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనదారులను తనిఖీ చేస్తున్న ఎస్ఐ

మనస్తాపంతో యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి-పర్చూరు

భార్యాబిడ్డలు విడిచి వెళ్లిపోయారనే మనో వేదనతో యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన పర్చూరు మండలం నూతలపాడులో జరిగింది. పర్చూరు ఎస్ఐ చెంచు ప్రసాద్ వెల్లడించిన వివరాల ప్రకారం.. నూతలపాడుకు చెందిన నూతలపాటి వెంకటసుబ్బారావు(27) మూడు సంవత్సరాల క్రితం గుంటూరు జిల్లా తెనాలికి చెందిన శ్రావణితో వివాహమైంది. వారికి ఒక పాప ఉంది. భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతుండటంతో శ్రావణి పాపను తీసుకొని పుట్టింటికి వెళ్లిపోయింది. దీంతో మనస్తాపానికి గురైన సుబ్బారావు ఇంట్లోనే విషం తాగాడు. గుంటూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. మృతుని సోదరుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ ప్రసాద్ తెలిపారు.

అధిక లోడుతో ప్రయాణికులను తరలించడం ప్రమాదకరం: ఎస్ఐ

ప్రజాశక్తి-పొదిలి

ఆటోడ్రైవర్లు తమ పరిమితికి మించి ప్రయాణిలకు చేరవేయడం ప్రమాదకరమని ఎస్ఐ కె మల్లికార్జున అన్నారు. శనివారం ఆటోలో పరిమితికి మించి ప్రయాణిస్తున్న వాహనాలను ఆయన అడ్డుకుని కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా డ్రైవర్లకు, ప్రయాణికులకు ఆయన కౌన్సెలింగ్ నిర్వహించారు. ప్రమాదాల బారినపడితే కుటుంబాల్లో తీవ్ర విషాదం మిగులుతుందన్నారు. దీనివల్ల ఎన్నో కుటుంబాలు అనాథలుగా మారుతున్న సందర్భాలను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దారవీడు: జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా పెద్దారవీడు గ్రంథాలయ గ్రంథపాలకులు దొండపాటి వెంకటసుబ్బారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఒంగోలులోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో శుక్రవారం నూతన కార్యవర్గం ఎన్నిక నిర్వహించారు. నూతన సభ్యులను ఉద్యోగులు అభినందించారు. ఈ అభినందన సభలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కె ఆదిలక్ష్మి, డిప్యూటీ లైబ్రేరియన్ బి కోటేశ్వరి, జిల్లాలోని గ్రంథాలయ ఉద్యోగులందరూ పాల్గొని అభినందించినట్లు ఆయన తెలిపారు.

వికలాంగులకు వైసిపి ప్రభుత్వం అండ

ప్రజాశక్తి-దరిశి

దివ్యాంగులకు వైసిపి దివ్యాంగుల విభాగం అండగా ఉంటుందని జిల్లా అధ్యక్షులు దొంతిరెడ్డి గోపాల్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానిక భవిత కేంద్రానికి వెళ్లి అక్కడ దివ్యాంగుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అక్కడ నుంచి దరిశిలోని పి తనుశ్రీ ఇంటికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకుని ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రభుత్వం దివ్యాంగులకు ఇచ్చే పథకాలను ఉపయోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రిసోర్స్‌పర్సన్ సుబ్రమణ్యం ఉన్నారు.

కొనకనమిట్ల: తనకు వైసిపి దివ్యాంగుల విభాగం కొనకనమిట్ల మండల అధ్యక్షులుగా అవకాశం కల్పించినందుకు బాలచంద్రుడు వైసిపి దివ్యాంగుల విభాగం రాష్ట్ర అధ్యక్షుడు బందెల కిరణ్‌రాజును విజయవాడలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం శాలువాతో సత్కరించారు.

బ్రహ్మం గారి మఠానికి ప్రత్యేక బస్సులు: డిఎం

ప్రజాశక్తి-పొదిలి

కడప జిల్లా బ్రహ్మంగారి మఠంలో జరుగు వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు పొదిలి డిపో అధికారులు తెలిపారు. శనివారం ఉదయం 6 గం నుంచి ప్రయాణికుల డిమాండ్‌ను బట్టి నిరంతరాయంగా బస్సులు నడిపేందుకు ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలియజేశారు. బ్రహ్మంగారి మఠానికి టిక్కెట్ ధర పెద్దలకు రూ.300, పిల్లలకు రూ.150గా నిర్ణయించారు. ఆరాధన సందర్భంగా ఆదివారం ప్రయాణికుల తాకిడి ఎక్కువగా ఉండవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం రోజుకు 35 సర్వీసులు అందుబాటులో ఉన్నాయన్నారు.

ఉద్యమ నేత లూకయ్యకు నివాళి

అంత్యక్రియల్లో పాల్గొన్న సిపిఎం రాష్ట్ర నాయకులు వై సిద్ధయ్య, జాలా అంజయ్య

ప్రజాశక్తి-చీరాల

ఉపాధ్యాయ ఉద్యమ నేత, కెవిపిఎస్ నాయకులు గుర్రం జాషువా సాహితీ సమితి వ్యవస్థాపకులు కామ్రేడ్ పంది లూకయ్య(78) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందిన సంగతి పాఠకులకు తెలిసిందే.

- లూకయ్య ప్రస్థానం ఇలా..

ఇంకొల్లు మండలం భీమవరం గ్రామంలో పంది పురుషోత్తం, ఎస్తేరమ్మ దంపతులకు 1945లో డిసెంబర్ 15న జన్మించిన పి లూకయ్య బీఎస్సీ బీఈడీ చదివి పేరాల హైస్కూల్లో ఇంగ్లీషు ఉపాధ్యాయునిగా పనిచేశారు. ఉపాధ్యాయ సమస్యలపై యుటిఎఫ్ జిల్లా కార్యదర్శిగా అనేక ఉద్యమాలలో పాల్గొనటమే కాకుండా సిపిఎం జీవిత కాలం సభ్యునిగా అనేక సామాజిక పోరాటాలలో పాల్గొన్నారు. 1972లో ఎస్‌డి కరుణ కుమారిని వివాహం చేసుకొన్నారు. వీరికి ఒక కుమార్తె, కుమారుడు సంతానం. 1982 చర్చి కాంపౌండ్‌లోని లూథరన్ కాలేజీలో వైస్ ప్రెసిడెంట్‌గా సేవలందించారు. కళా సాహిత్య రంగాలలో

లూకయ్యకు నివాళి అర్పిస్తున్న సిపిఎం నాయకులు వై సిద్ధయ్య, జాలా అంజయ్య, సిహెచ్ గంగయ్య తదితరులు

ఎంతో మక్కువతో సేవ చేస్తూ 2013 అభినవ జాషువా బిరుదును ఆయన పొందారు. ఉపాధ్యాయ సామాజిక సమస్యలపై ఎంతో అవగాహన కలిగిఉండేవారు. ఉపాధ్యాయునిగా పదవీ విరమణ చేసినప్పటికీ గుర్రం జాషువా సాహితీ సమితిని ఏర్పాటు చేసి అనేక కార్యక్రమాలను స్వచ్ఛందంగా నిర్వహించారు. తన 78 సంవత్సరాల వయసులోనూ ఎమ్మెల్సీ ఎన్నికలలో చివరిసారిగా తన ఉపాధ్యాయ ఓటు హక్కును వీల్ చైర్‌లో వచ్చి మరీ వినియోగించుకున్నారు. అయితే గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఆయన మృతి చెందడంతో ఉపాధ్యాయ రంగంతో పాటు ఉద్యమ రంగనాయకులు తీరని లోటుగా భావిస్తూ కన్నీటితో వీడ్కోలు ఘటించారు. ఈ నేపథ్యంలో శనివారం ఆయన అంత్యక్రియలు ఘనంగా జరిగాయి. అంత్యక్రియలలో సిపిఎం రాష్ట్ర నాయకులు వై సిద్ధయ్య, జాల అంజయ్య పాల్గొని మృతదేహానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. వైసీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ అమృతపాణి కూడా లూకయ్యకు నివాళులర్పించారు. ఈ అంత్యక్రియలలో సిపిఎం బాపట్ల జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య, నాయకులు నలతోటి బాబూరావు, పి కొండయ్య, బి సుబ్బారావు, వసంతరావు, జయరాజు, పలు ప్రజా సంఘాల నాయకులు, పార్టీ శ్రేణులు, ఆత్మీయులు పాల్గొన్నారు.

మోడీ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసించండి

ప్రజాశక్తి-చెరుకుపల్లి

ప్రజా కంటక విధానాలు అనుసరిస్తూ, ప్రజల మధ్య మతాలు కులాల పేరుతో చిచ్చు పెడుతూ ప్రభుత్వ ఖజానాను కొల్లగొడుతున్న అధికార బిజెపిని సాగనంపాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు సిహెచ్ మణిలాల్ పిలుపునిచ్చారు. ప్రజా వ్యతిరేక నిరంకుశ మతోన్మాద బిజెపికి వ్యతిరేకంగా ఉభయ కమ్యూనిస్టు పార్టీలు నిర్వహిస్తున్న ప్రచారభేరి కార్యక్రమాన్ని శనివారం చెరుకుపల్లిలో నిర్వహించారు. స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద నుంచి గుల్లపల్లి కోటి సెంటర్ వరకు నిర్వహించిన ర్యాలీలో ఐలాండ్ సెంటర్లో నిర్వహించిన బహిరంగ సభలో సిపిఐ నాయకులు జి బాలాజీ మాట్లాడుతూ కార్మిక కర్షక నిరంకుశ విధానాలను తిప్పికొట్టాలని పాలక బిజెపి పార్టీని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అధికార పార్టీ నిరంకుశ విధానాలను వివరిస్తూ ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కే శరత్, సిపిఎం, సిపిఐ నాయకులు విష్ణు నారాయణ, సాంబయ్య,

చెరుకుపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

పోలేరయ్య, వెంకటేశ్వర్లు, ఆదెమ్మ తదితరులు పాల్గొన్నారు.

కొల్లూరు: మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సాగుతున్న ప్రచారభేరి శనివారం కొల్లూరులో జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం బాపట్ల జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ మణిలాల్ మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక నిరంకుశ, మతోన్మాద బిజెపిని సాగనంపుదాం, దేశాన్ని కాపాడుదాం అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బిజెపి అధికారంలోకి వస్తే నిత్యావసర ధరలు తగ్గిస్తామని, నిరుద్యోగ సమస్య పరిష్కరిస్తామని, రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని హామీ ఇచ్చారు. వచ్చిన వెంటనే ఏ ఒక్కటీ నెరవేర్చక పోగా 9 సంవత్సరాల పాలనలో అవినీతి తారస్థాయికి పెరిగిపోయిందని అన్నారు. లౌకిక దేశమైన భారతదేశంలో మోడీ కులాల మధ్య, మతాల మధ్య చిచ్చు పెడుతున్నారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో తోడేటి సురేష్, బోనిగల సుబ్బారావు, వేములపల్లి వెంకటరామయ్య, కృపానందం పాల్గొన్నారు.

భట్టిప్రోలు: దేశంలో బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సాగుతున్న ప్రచార యాత్ర శనివారం చుండూరు మండలం చినగదేలవర్రు గ్రామంలో కొనసాగింది. సిపిఎం జిల్లా నాయకులు టి కృష్ణమోహన్, వేమూరు మండల నాయకులు బి అగస్టీన్ ఆధ్వర్యంలో ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ చేశారు. మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపితే తప్ప సామాన్య, మధ్య తరగతి ప్రజలు సుఖంగా జీవించలేరని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కర్రీ వెంకటరెడ్డి, శ్రీనివాసరెడ్డి, శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలి

కలెక్టరేట్ వద్ద ధర్నాలో ఎపి జెఎసి చైర్మన్ సిహెచ్ సురేష్ బాబు

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలని ఏపి జేఏసి చైర్మన్ సిహెచ్ సురేష్ బాబు అన్నారు. ఏపీ జేఏసి అమరావతి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బాపట్ల జిల్లా కలెక్టరేట్ వద్ద శనివారం గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ధర్నా జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రెటరీ టి రజనీకాంత్, గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు పి రాము, జనరల్ సెక్రెటరీ పి హరి, ఎఐటియుసి నాయకులు శ్రీధర్, సీఐటీయూ నాయకులు ఎం మజుందార్, సహకార సంఘం జిల్లా అధ్యక్షులు ఎం మురళి మనోహర్‌రెడ్డి, ఆర్‌టిసి మహిళా సంఘం నాయకులు కె రజని, జేఏసి జిల్లా కోశాధికారి డి దిలీప్ తదితరులు ప్రసంగించారు. మొదటి దశలో నియామకం జరిగిన గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల 9 నెలల కాలానికి చెందిన బకాయిలు, రెండో విడతలో నియామకమైన గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల ఐదు నెలల కాలానికి చెందిన బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే సాధారణ బదిలీలు వెంటనే కల్పించాలన్నారు. వారిపై రోజువారి నిర్దేశించిన పౌర సేవలు, లక్ష్యాలు, పని ఒత్తిడి తగ్గించాలన్నారు. రూరల్ నుంచి అర్బన్‌కు విలీనం అయిన

ధర్నా నిర్వహిస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులు

గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సర్వీస్ మేటర్స్, సీనియారిటీ అంశాలకు సంబంధించిన మార్గదర్శకాలు వెంటనే తయారు చేయాలన్నారు. ఎనర్జీ అసిస్టెంట్స్‌ను డిస్కమ్స్ ద్వారా కాకుండా ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించి వారి సమస్యలు పరిష్కరించాలన్నారు. కొందరు సచివాలయ ఉద్యోగులు గతంలో పనిచేసిన ఉద్యోగంలో పరిగణలోకి తీసుకొని వారికి ఏ ప్రొడక్షన్ కల్పించాలన్నారు. వారి జాబ్ చార్టును పూర్తిస్థాయిలో అమలయ్యే విధంగా చేయాలన్నారు. ఏపీ జిఎల్ఐ బాండ్లు వెంటనే జారీ చేయాలన్నారు. శానిటేషన్ ఎన్విరాన్మెంట్ సిబ్బందికి మేస్త్రి డ్యూటీ నుంచి విముక్తి కలిగించాలన్నారు. ఎంప్లాయ్‌మెంట్ హెల్త్ స్కీమ్ కార్డులు వెంటనే జారీ చేయాలని తెలిపారు. ఏఎన్ఎంఎస్‌ల మీద భారం తగ్గించాలన్నారు. సంరక్షణ కార్యదర్శి లేదా మహిళా పోలీస్ రెండిట్లో ఏదో ఒకటి ఎంపిక చేసుకునేలా చర్యలు చేపట్టాలని అన్నారు. కార్యదర్శులకు బందోబస్తు డ్యూటీలు కేటాయించవద్దన్నారు. ప్రాన్ ఖాతాలో 9 నెలల పెన్షన్ ఫండ్ బకాయిలు వెంటనే జమ చేయాలని అన్నారు. గ్రేట్ ఫైవ్ పంచాయతీ కార్యదర్శులకు జీవో నెంబర్ 149 అమలుపరచి డిడిఓ అధికారాలు వెంటనే కల్పించాలన్నారు. గ్రేడ్-2 విఆర్‌ఓ లకు ప్రవేశం వెంటనే డిక్లేర్ చేయాలన్నారు. ఫెయిర్ అసిస్టెంట్ వార్డ్ డేటా ప్రాసెసింగ్ సెక్రటరీ ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు ప్రమోషన్ చానల్ కల్పించాలన్నారు. డిజిటల్ అసిస్టెంట్‌కు సంబంధించి ఫ్రంట్ ఆఫీస్ డ్యూటీని సచివాలయంలోని అందరూ ఫంక్షనరీస్‌తో నిర్వహించేలా చేయాలన్నారు. సిపిటి పరీక్ష వలన ప్రవేశం పూర్తికాని గ్రేడ్ 2 విఆర్‌ఓలకు, పంచాయతీ కార్యదర్శి గ్రేడ్ 5 వారికి వెంటనే సిపిటి పరీక్షలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసి ఉపాధ్యక్షులు ఎ సుమంత్ రాజ్, రెవెన్యూ సంఘ కోశాధికారి బి ఓంకార్, ప్రచార కార్యదర్శి డి అర్జున్, జిల్లా నాయకులు పెరుగు శ్రీనివాసరావు, సిటీ యూనిట్ సహాయ కార్యదర్శి జాసన్, ఉద్యోగులు పాల్గొన్నారు.

టూరిజం హబ్‌గా సూర్యలంక: మంత్రి రోజా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

సూర్యలంక ప్రాంతాన్ని టూరిజం హబ్‌గా తయారు చేస్తామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి ఆర్‌కె రోజా అన్నారు. శనివారం బాపట్ల మండలం అడవిపాలెంలో వి రిసార్ట్స్‌ను రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి రోజా మాట్లాడుతూ బాపట్ల సూర్యలంక ప్రాంతంలో టూరిజం ప్రదేశంగా విస్తరించడానికి మెరుగైన అవకాశాలు ఉన్నాయని అన్నారు. సూర్యలంక ప్రాంతంలో ఉన్న 25 ఎకరాల అటవీశాఖ భూముల్లో రిసార్ట్ నిర్మించడానికి భూములు పరిశీలించినట్లు తెలిపారు. దీనికి సంబంధించిన డిపిఆర్ ప్రభుత్వానికి పంపామన్నారు. సూర్యలంక హరిత రిసార్ట్స్‌లో మరో 4 అదనపు సూట్స్ ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి మాట్లాడుతూ బాపట్ల జిల్లాలో బాపట్ల, చీరాల పట్టణాలు జంటనగరాలుగా రాబోయే రోజుల్లో తయారు అవుతాయన్నారు. బాపట్ల నుంచి అడవిపాలెం మీదుగా జాతీయ రహదారి 216 వరకు 4 లైన్‌ల రహదారిగా 135 కోట్ల రూపాయలతో నిర్మించడానికి ముఖ్యమంత్రి ఆమోదించారన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ సభ్యులు నందిగ సురేష్, చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, చీరాల వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్, వి రిసార్ట్స్ ప్రతినిధి సందీప్, జాయింట్ కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

పొదిలి విద్యార్థికి ఆల్ ఇండియా 4వ ర్యాంకు

ప్రజాశక్తి-పొదిలి: స్థానిక నిర్మల కాన్వెంట్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో ఏడో తరగతి చదువుతున్న విద్యార్థి వి యోజిత్ సాయి ప్రణీత్ కుమార్‌కు అల్ ఇండియా మాథ్స్ అండ్ సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో అల్ ఇండియా 4వ ర్యాంక్ సాధించాడు. ఈ సందర్భంగా శనివారం పాఠశాల కరెస్పాండెంట్ సిస్టర్ రూబీ మరియు హెడ్మిస్ట్రెస్ సిస్టర్ రాణి, సాయి ప్రణీత్‌ను, ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు ఎం సుధీర్‌ను అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రణీత్‌ను అభినందించారు.

రాష్ట్ర స్థాయిలో మెరిసిన ఉర్దూ ఆణిముత్యాలు

ప్రజాశక్తి-రేపల్లె: 2022-23 సంవత్సరంలో జరిగిన ఇంటర్మీడియట్ సెకండియర్ పరీక్షా ఫలితాలలో రేపల్లె పట్టణంలోని వివిధ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు సెకండ్ లాంగ్వేజ్ ఉర్దూలో 100కు గాను 99 మార్కులు సాధించిన విద్యార్థులు మొత్తం 10 మందికి ఘన సత్కారం అహ్మదీయ ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ సెక్రటరీ సయ్యద్ తాహేర్ అహ్మద్ ఆధ్వర్యంలో జరిగినది. అనంతరం మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా రేపల్లె పట్టణంలో ఉర్దూ సెకండ్ లాంగ్వేజ్ తీసుకొని చదువుతూ ఉత్తమ మార్కులు 99 సాధించి స్టేట్‌ఫస్ట్‌గా వచ్చిన 10 మంది విద్యార్థులకు సత్కారం చేస్తున్న ఆనవాయితీ ప్రకారంగా ఈ సంవత్సరం జరిగిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. విద్యార్థుల పేర్లు జేఎల్‌బి కాలేజ్‌కు చెందిన షేక్ కరిష్మా, షేక్ దిల్షాద్, షేక్ మురసలీన్, షేక్ నజ్మా, డి కీర్తి, ముస్కాన్, విశాఖ కాలేజీకు చెందిన షేక్ నాజియా సోనాబర్, సయ్యద్ ఆదిలా, షేక్ ఆయేషా పలువురు అభినందించారు. గత 10 సంవత్సరాలుగా రేపల్లె పట్టణంలో వివిధ కళాశాలల్లో ఉర్దూ అధ్యాపకునిగా పనిచేస్తున్న సయ్యద్ అక్బర్‌ను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. విద్యార్థులకు సెకండ్ లాంగ్వేజ్ ఉర్దూ తీసుకొని ప్రోత్సహిస్తున్న అంకిత భావంతో పనిచేస్తున్న ఉర్దూ ఉపాధ్యాయుడిని, తల్లిదండ్రులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. అతను చేస్తున్న సేవలను కొనియాడారు.

చలివేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే కోన

ప్రజాశక్తి-బాపట్ల రూరల్



రిబ్బన్ కట్ చేస్తున్న కోన

వేసవిలో ప్రజలకు దాహం తీర్చేందుకు పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శనివారం బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి ప్రారంభించారు. మండలంలోని అడివి పల్లెపాలెం పంచాయతీ గ్రామంలో చలివేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. తెర ప్రాంతంలో వేసవిలో బాటసారులు, వాహనదారుల కోసం చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి జీఆర్‌డి ప్రసాద్, రాష్ట్ర మత్స్య శాఖ డైరెక్టర్ కే చెంచయ్య తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బూచేపల్లి వెంకాయమ్మ

పాఠశాల అభివృద్ధికి సహకరిస్తా..

జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

ప్రజాశక్తి-చీమకుర్తి

స్థానిక రామ్‌నగర్ మండల పరిషత్ పాఠశాల అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తానని జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పేర్కొన్నారు. రామ్‌నగర్ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవంలో ఆమె మాట్లాడారు. సభకు ప్రధానోపాధ్యాయులు ఎ.శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ రామ్‌నగర్ పాఠశాలకు గతంలో తాను ఎంపిపిగా ఉన్నప్పుడు మౌలికవసతులు కల్పించానన్నారు. ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా పనిచేస్తున్నాయన్నారు. మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి మాట్లాడుతూ వార్షికోత్సవాల నిర్వహణకు సహకరించిన మంచా హరి కృష్ణను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, దేశభక్తి నృత్యాలు అలరించాయి. కార్యక్రమంలో జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు, మున్సిపల్ ఛైర్మన్ చల్లా అంకులు, ఎంఇఒ టి.రవి, కౌన్సిలర్లు పొదిలి వెంకాయమ్మ, బాలకాశయ్య, సోమా శేషాద్రి, మంచా హరి కృష్ణ, యల్లయ్య, మోహన్, ఉపాధ్యాయులు పివి.కోటేశ్వరరావు, వి.శేషు, పి.పద్మజ, విజయలక్ష్మి పాల్గొన్నారు.

సమస్యలపై వెంటనే స్పందించండి

ప్రజాశక్తి-చీమకుర్తి

గడపగడపకూ ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన సమస్యలపై అధికారులు వెంటనే స్పందించి, వాటి పరిష్కారం కోసం కృషి చేయాలని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పేర్కొన్నారు. శనివారం బండ్లమూడి ఎస్సీ కాలనీలో జరిగిన గడపగడపకూ.. కార్యక్రమంలో ఆమె ఎమ్మెల్యే టిజెఆర్.సుధాకర బాబు, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డితో కలిసి పాల్గొన్నారు. అనంతరం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో వివిధ శాఖల అధికారులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎమ్మెల్యే టిజెఆర్.సుధాకరబాబు మాట్లాడుతూ ఆయా గ్రామాలలో సచివాలయ అధికారులు, కార్యదర్శులు ప్రజల నుంచి వస్తున్న సమస్యలు వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు, ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు, వైసిపి మండల అధ్యక్షులు పమిడి వెంకటేశ్వర్లు, ఎంపిటిసి వై విజయలక్ష్మి, మాజీ సర్పంచ్ వై శేషిరెడ్డి, ఎంపిడిఓ సీతారామయ్య, విద్యుత్ ఏఈ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

శీతలీకరణ యూనిట్ బహుకరణ

ప్రజాశక్తి-కొండపి

కొండపి మండలం పెట్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంనకు సంతనూతలపాడు మండలం, మద్దులూరు గ్రామానికి చెందిన కొణిజేటి శ్రీనివాసరావు శీతలీకరణ యూనిట్ బహుకరించిన.. శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమం పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ పి.అనూష ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడంలో ఎల్లప్పుడూ ముందుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రశాంతంగా నవోదయ పరీక్షలు

ప్రజాశక్తి -శింగరాయకొండ

శింగరాయకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం నవోదయ పరీక్షలు నిర్వహించారు. 227 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 218 మంది హాజరయ్యారు. 9 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాలేదు. నవోదయ పరీక్షల చీఫ్ పి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రశాంతంగా పరీక్షలు నిర్వహించారు.

జగన్ పాలనపై 80 శాతం ప్రజల సంతృప్తి

ఏఎంసి చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ముఖ్యమంత్రి జగన్ పాలనపై రాష్ట్రంలో 80 శాతం మంది ప్రజలు సంతృప్తిగా ఉన్నారని యర్రగొండపాలెం ఏఎంసి చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ ఒంగోలు మూర్తిరెడ్డి, ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్, వైసీపీ మండల కన్వీనర్ కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, జడ్పీటీసీ చేదూరి విజయ భాస్కర్ తెలిపారు. శనివారం యర్రగొండపాలెంలోని రాజీవ్‌గాంధీ విశ్రాంతి భవనంలో జగనన్నే మా భవిష్యత్తు.. మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమం సందర్భంగా విలేకర్ల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి నాయకత్వం మీద రాష్ట్ర ప్రజలు పూర్తి నమ్మకంగా ఉన్నారన్నారు. ఇంత భారీ పబ్లిక్ సర్వే చేయడం ద్వారా వైయస్‌ఆర్‌సీపీ సాహసం చేసిందన్నారు. ప్రభుత్వ పాలనపై ప్రజల అభిప్రాయాలు తెలుసుకునే కార్యక్రమంతో చరిత్ర సష్టించిందని, ఈ సర్వేతో

మాట్లాడుతున్న ఏఎంసి చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి

వైఎస్సార్ సీపీ రాజకీయంగా బలంగా ఉందని నిరూపించిందని తెలిపారు. ఇంత భారీ సర్వే చేయగలమా అనుకున్నాం కానీ మంత్రి సురేష్ నేతత్వంలో విజయవంతంగా పూర్తి చేశామన్నారు. కార్యక్రమంలో పుల్లలచెరువు జడ్పీటీసీ వాగ్యా నాయక్, పుల్లలచెరువు మండల కన్వీనర్ బివి సుబ్బారెడ్డి, త్రిపురాంతకం మండల కన్వీనర్ పోలిరెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ దోమకాళ్ళ వెంకటేశ్వర్లు, సర్పంచులు రామావత్ అరుణా బాయి, దుగ్గెంపూడి సుబ్బారెడ్డి, నాయకులు నర్రెడ్డి వెంకటరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

పెదఇర్లపాడు హైస్కూల్ వాచ్‌మెన్ నియామకంలో

అధికార పార్టీలో విభేదాలు బహిర్గతం

ప్రజాశక్తి-పిసిపల్లి

పెదఇర్లపాడు జడ్‌పి హైస్కూల్ నైట్ వాచ్‌మెన్ పోస్టు నియామకం సందర్భంగా అధికారపార్టీలో విభేదాలు బయటపడ్డాయి. హైస్కూల్ నైట్ వాచ్‌మెన్ నియామకం పేరెంట్స్ కమిటి ద్వారా నియామకం జరగాలి. గురువారం ముగ్గురు దరఖాస్తులు చేసుకున్నారు. గురువారం కమిటీ సభ్యులు ఎక్కువ మంది హాజరు కాకపోవడంతో శుక్రవారం మొత్తం 9 మంది హాజరయ్యారు. మొత్తం 15 మంది కమిటీ సభ్యులున్నారు. శనివారం ఉదయం 10 గంటలకు వాచ్‌మెన్ నియామకం కోసం సమావేశం ఏర్పాటు చేస్తున్నామని, సభ్యులు సకాలంలో హాజరు కావాలని ప్రధానోపాధ్యాయులు ఎన్.అనురాధ సమాచారం అందించారు. కమిటి ఛైర్మన్ సూరా మాల్యాద్రితోపాటు వైస్‌ఛైర్మన్ దుద్దుకూరి ధనలక్ష్మీ కూడా సమాచారం అందుకున్నారు. వీరితో పాటు మరో 8 మంది సభ్యులు కూడా సంతకాలు చేశారు. పరిస్థితి తీవ్రతను గమనించి ప్రధానోపాధ్యాయులు స్థానిక ఎంఇఒకు కూడా సమాచారం ఇచ్చారు. శనివారం ఉదయం వైస్‌ఛైర్మన్ దుద్దుకూరి ధనలక్ష్మీతోపాటు మొత్తం 10 మంది కమిటి సభ్యులు హాజరయ్యారు. ఛైర్మన్ మాత్రం హాజరు కాలేదు. ఇందులో రెండు వర్గాలుగా విడిపోవడం వల్ల ఒక వర్గానికి అనుకూలంగా ఉన్న ఛైర్మన్ గైర్హాజరయ్యారు. ఉదయం 11:30గంటల వరకు ఎదురు చూసిన సభ్యులు వైస్ ఛైర్మన్ అధ్యక్షతన ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో సమావేశమై పెద్దవరపు శివను నైట్‌వాచ్‌మెన్‌గా నియమించేందుకు ఏకగ్రీవంగా ఆమోదించారు. దీంతోపాటు గ్రామస్తులు కూడా సుమారు 100 మంది వరకు హాజరై రెండు గ్రూపులుగా విడిపోవడంతో చిన్నపాటి వాదన చోటు చేసుకుంది. ప్రధానోపాధ్యాయులు చొరవతో ఇతరులను బయటకు పంపి కమిటి సభ్యుల ద్వారా సమావేశం ఏర్పాటు చేశారు. వాచ్‌మెన్ ఎంపిక తరువాత మినిట్స్ రాసి సభ్యుల చేత సంతకాలు చేసే సమయంలో స్థానిక ఎంఇఓ ఫోన్ చేసి నియామకాన్ని ఆపాలన్నారు. ఛైర్మన్ లేకుండా ఎలా నియామకం చేస్తారంటూ ప్రధానోపాధ్యాయులతో పాటు కమిటీ సభ్యులతో కూడా ఎంఇఓ ఫోన్‌లో మాట్లాడారు. ఎన్ని రోజులైనా ఛైర్మన్ అధ్యక్షతనే నియామకం జరగాలని, అవసరమైతే నియామకాన్ని కూడా ఆపేస్తానని కూడా తెలిపారు. ప్రధానోపాధ్యాయురాలు మీద కూడా ఛైర్మన్ లేకుండా నియామకం జరపవద్దని ఒత్తిడి తెచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండు వర్గాలు నాపై ఒత్తిడి తీసుకొని రావడంతో నేను ఏమి చేయలేని నిస్సాయపరిస్థితిలో ఉన్నానని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తాను నియామకాన్ని పూర్తి చేయలేనని తెలిపారు.

చంద్రబాబు ఈ ప్రాంతంలో పర్యటిస్తే

తగిన గుణపాఠం చెబుతాం..

వైసీపీ కొండపి ఇన్‌ఛార్జి వరికూటి

ప్రజాశక్తి-శింగరాయకొండ

టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఈ ప్రాంతంలో పర్యటిస్తే తగిన గుణపాఠం చెబుతామని కొండపి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు అన్నారు. శింగరాయకొండ మండలం, సోమరాజుపల్లి గ్రామ పంచాయతీలోని పకీరుపాలెం వద్ద జగనన్నే మా భవిష్యత్తు ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అందరినీ సమానంగా చూడాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ధ్యేయమన్నారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితే జన్మభూమి కమిటీలను పెట్టి పేదలకు నష్టపరిచే విధంగా చేస్తారని చెప్పారు. కొండపి నియోజకవర్గంలో గతంలో మరుగుదొడ్ల కుంభకోణం జరిగిందని, దీనిపై త్వరలో కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. కొండపి నియోజకవర్గంలో వైసిపి గెలుపు ఖాయమేనని అని వివరించారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు చింతపల్లి హరిబాబు, జడ్పిటిసి

బైక్‌ర్యాలీలో పాల్గొన్న యువకులు

మాట్లాడుతున్న వరికూటి అశోక్‌బాబు

బెజవాడ వెంకటేశ్వర్లు, ఎంపీపీ కట్టా శోభారాణి, వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్ రెడ్డి, సర్పంచ్ యన్నాబత్తిన సరోజ, డాక్టర్ యన్నాబత్తిన కార్తీక్, ఎస్.కె సుల్తాన్, శీలం రమణయ్య, తన్నీరు సుబ్బారావు, ఎస్కే సలీం భాష, ఎస్కే పటేల్ పాల్గొన్నారు.

బైక్ ర్యాలీ

టంగుటూరు: టంగుటూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి శింగరాయకొండ పకీరు పాలెం వరకు వరికూటి అశోక్ బాబు ఆధ్వర్యంలో భారీ మోటార్ బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైసీపీ ప్రచార విభాగం జిల్లా అధ్యక్షులు చింతపల్లి హరిబాబు, రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పుట్టా వెంకట్రావు, వైసీపీ సీనియర్ నాయకులు ఆనం సత్యనారాయణ రెడ్డి, ఉప్పలపాటి శివరామరాజు, ఉప్పలపాటి సుబ్బరాజు, కొమ్ము ప్రభుదాసు, తక్కెళ్ళపాటి సుధాకర్, నర్రా శ్రీనివాసులు, టంగుటూరి రామకష్ణ, కొమ్ము బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

జెఇఇ మెయిన్స్‌లో 'శ్రీ సరస్వతి' ప్రభంజనం

కంటె విష్ణు మాధవ్‌కి 99.07 పర్సంటైల్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జెఇఇ మెయిన్స్ 2023లో శ్రీ సరస్వతి విద్యా సంస్థల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధించి ఆలిండియాలోనే శ్రీ సరస్వతి విద్యార్థులు ప్రకాశం జిల్లాకు గుర్తింపు తీసుకొచ్చారు. కళాశాల విద్యార్థి కంటే విష్ణు మాధవ్ 99.07 పర్సంటైల్ సాధించి ఆలిండియాలో 2454 ర్యాంకు అందుకున్నారు. తుమ్మా నితిన్ రెడ్డి 98.41 పర్సంటైల్, ఎన్.అమూల్య 98.15, గంగవరపు మధుమిత 97.30 పర్సంటైల్, కేశవరపు నితీష్ రెడ్డి 96.77 పర్సంటైల్, నుసుం జయప్రకాష్ రెడ్డి 96.75 పర్సంటైల్,, అంబటి శంకర్ రెడ్డి 96.36 పర్సంటైల్ సాధించారు. 90 పర్సంటైల్‌ను 16 మంది విద్యార్థులు, 80 పర్సంటైల్‌ను 54 మంది, 70 పర్సంటైల్ 110 మంది సాధించారు. జెఇఇ అడ్వాన్స్ 2023కి 141 మంది అర్హత సాధించారన్నారు. ఆలిండియా ర్యాంకులు సాధించిన విద్యార్థులలో యర్రమోతు కార్తీకేయ 200 ర్యాంకు, పాలెపు వెంకటేష్ 660 ర్యాంకులు అందుకున్నారు. 10 వేలు లోపు ఆలిండియా ర్యాంకులను 9 మంది, 20000 లోపు అలిండియా ర్యాంకులను 22 మంది, 30 వేలు ర్యాంకులను 41 మంది సాధించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో శనివారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో శ్రీ సరస్వతి విద్యా సంస్థల ఛైర్మన్ ఏవి రమణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఫలితాలు సాధించటానికి కషిచేసిన డైరెక్టర్లకు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో శ్రీ సరస్వతి విద్యాసంస్థల డైరెక్టర్లు ఎ.గణేష్ రెడ్డి, ఎ.గంగా శంకరరెడ్డి, డీన్స్, ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

సిఎం జగన్ పాలనకు ప్రజల మద్దతు...

మార్కాపురం ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

ప్రజాశక్తి-మార్కాపురం

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలలో వివక్ష లేకుండా... అర్హత ఉన్న వారందరికీ అందేలా చర్యలు తీసుకోవడంతో ప్రజా మద్దతు సిఎం జగన్ పొందగలిగారని ఇటీవల 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమం ద్వారా వెల్లడైందని మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జున రెడ్డి చెప్పారు. శనివారం స్థానిక తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమం ఓ విధంగా పీపుల్స్ సర్వే వంటిదన్నారు. మార్కాపురం నియోజకవర్గంలో కూడా 89 వేల కుటుంబాలు ఉండగా... 59400 కుటుంబాలు సిఎం జగన్‌మోహన్ రెడ్డి పాలనకు మద్దతు పలికినట్లు చెప్పారు. సమావేశంలో మున్సిపల్ ఛైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీక్రిష్ణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి, సీనియర్ కౌన్సిలర్, శ్రీశైల దేవస్థానం ట్రస్ట్‌బోర్డు మెంబర్ డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ, శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి దేవస్థానం ట్రస్ట్‌బోర్డు ఛైర్మన్ పెనుగొండ కేశవరావు, వైసిపి రాష్ట్ర సహాయ కార్యదర్శి డాక్టర్ మీర్జా షంషీర్ అలిబేగ్, వైసిపి నాయకులు పోరెడ్డి చెంచిరెడ్డి, కుమ్మరి శ్రీను, వైసిపి వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు తడిమళ్ల బాలసుబ్బారావు, కౌన్సిలర్లు కళ్ళెట్టి నగేష్‌కుమార్, బుశ్శెట్టి నాగేశ్వరరావు, కొత్త క్రిష్ణ, శ్రీనివాసులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యసేవలను అందించాలి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని మార్కాపురం డిప్యూటీ వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రాహుల్ ఆదేశించారు. శనివారం పుల్లలచెరువులోని ప్రాథమిక వైద్యశాలను ఆయన సందర్శించారు. రికార్డులు, ఓపి రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఆరోగ్య శాఖ సిబ్బందితో వైద్య సేవలు, కార్యక్రమాల అమలు తీరుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యులు నాగార్జునగౌడ్, లక్ష్మి నరసింహ స్వామి, ఎంపీహెచ్‌వో శ్రీకాంత్, ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

గిరిజనులకు రేషన్ కార్డులు పంపిణీ

ప్రజాశక్తి-పెద్ద దోర్నాల

మండలంలోని తుమ్మల బైలు గూడెం చెంచు గూడెంలో ఇటీవల అగ్ని ప్రమాదం జరిగి బాధితుల ఇంట్లో ఉన్న రేషన్ కార్డులు, ఆధార్ కార్డులు, ఆరోగ్య శ్రీ కార్డు కాలిపోయాయి. దీంతో ఐటిడిఏ పిఓ డాక్టర్ బి రవీంద్రారెడ్డి అగ్ని ప్రమాద బాధితులైన భూమిని వెంకటమ్మ, నాగమ్మకు సచివాలయం ద్వారా కొత్త కార్డులను శనివారం వారి గూడేనికే వెళ్లి అందజేశారు. కార్యక్రమంలో ఐటిడిఏ సిబ్బంది పాల్గొన్నారు.

సచివాలయాల తనిఖీ

ప్రజాశక్తి-పెద్ద దోర్నాల

మండలంలోని పెద్ద బొమ్మలాపురం, చిన్న గుడిపాడు గ్రామ సచివాలయాలను ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి డాక్టర్ బి రవీంద్రారెడ్డి శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలోని పలు రికార్డులను పరిశీలించారు. పెద్ద బొమ్మలాపురం గ్రామ సచివాలయంలో విఆర్ఓ గైర్హాజరు అయినందున మెమో జారీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సాంకేతిక సహాయకులు షేక్ లాలా అహ్మద్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం పట్టణంలోని త్రిపురాంతకం రోడ్డులో యర్రగొండపాలెం ఎస్సై జి కోటయ్య శనివారం నో యాక్సిడెంట్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రోజూ 953 ట్రిప్పుల నీళ్లు సరఫరా

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

నియోజకవర్గంలోని యర్రగొండపాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం, దోర్నాల, పెద్దారవీడు మండలాల్లో నీటి సమస్య అధికమైన ఇబ్బందులు పడుతున్న గ్రామాల్లో ప్రతి రోజూ 953 ట్రిప్పులు ట్యాంకర్లతో నీటి సరఫరా చేస్తున్నట్లు ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ రామక్రిష్ణారావు శనివారం తెలిపారు. మూడేళ్ల నుంచి నీటి తోలకం బిల్లులు ప్రభుత్వం చెల్లించలేద న్నారు. రూ. 62 కోట్ల మేరకు నీటి బిల్లులు రావాల్సి ఉంది. అయినప్పటికీ ప్రజల ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ హామీతో ట్యాంకర్ల యజమానులు నీటి సరఫరా చేస్తున్నట్లు తెలిపారు.

చిన్నారులకు లెర్నింగ్ కిట్స్ పంపిణీ

ప్రజాశక్తి- యర్రగొండపాలెం

మండలంలోని చిల్డ్రన్ బిలీవ్ వారి సహాయ సహకారాలతో సార్డ్సు ఆధ్వర్యంలో మండలంలోని గురిజేపల్లి ,బోయినపల్లి గ్రామాలలోగల అంగన్వాడి కేంద్రాల్లోని చిన్నారులకు శనివారం లెర్నింగ్ కిట్స్, ఆటవస్తులు పంపిణీ చేశారు. పలకలు, బలపాలు, ఎరేజర్స్, పెన్సిల్స్. కలర్ పెన్సిల్స్, క్రయాన్స్, 10 రకాల చార్ట్స్, ఆట బొమ్మలు, డయాగ్రంలు బుక్స్, తదితర వస్తువులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పి జ్యోతి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

'మీడియేటర్ల'కు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-ఒంగోలు క్రైం

ప్రకాశం జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న కౌన్సిలింగ్ కార్యక్రమాలకు మీడియేటర్లుగా పనిచేయటానికి అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎ.భారతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులు జిల్లా న్యాయసేవాధికార సంస్థ, ఒంగోలు వారికి అందజేయాలన్నారు.

జగన్ పాలనకు మద్దతిస్తున్న ప్రజలు

వైసిపి జిల్లా అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు జగన్ పాలనకు మద్దతిస్తున్నారని, ముఖ్యమంత్రిగా ఆయన నాయకత్వాన్ని బలపరుస్తున్నారని వైసిపి జిల్లా అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి తెలిపారు. శనివారం ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల ఏడో తేది నుంచి చేపట్టిన 'జగనన్నే మా భవిష్యత్తు' మెగా పీపుల్స్ సర్వేలో ప్రజల మద్దతు జగన్‌కే ఉందని స్పష్టంగా తెలిసిందని చెప్పారు. కార్యక్రమంలో భాగంగా పార్టీ శ్రేణులు ఇప్పటి వరకు 1.45కోట్ల కుటుంబాలను సర్వేలో భాగస్వామ్యులను చేశాయని,

మాట్లాడుతున్న జంకె వెంకటరెడ్డి

1.1కోటి మిస్డ్‌కాల్స్ వచ్చాయని చెప్పారు. ఈసర్వేలో రాష్ట్ర భవిష్యత్తు కోసం ప్రజలు ఎవరిని విశ్వసిస్తున్నారని ప్రజాభిప్రాయం కోరగా జగన్‌కు మద్దతుగా ప్రజలు వారి అభిప్రాయాలను వ్యక్తం చేశారని చెప్పారు. జగన్ చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలచెంతకు చేరి, వారు సంతోషంగా ఉన్నందునే వారు జగన్‌ను విశ్వసిస్తున్నారని వివరించారు. సమావేశంలో ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, ఒడా చైర్మన్ శింగరాజు మీనా కుమారి, జిల్లా మహిళా అధ్యక్షురాలు తమ్మినేని మాధవి, బొట్లా సుబ్బారావు, క్రాంతికుమార్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

నిఘా వ్యవస్థను పటిష్టం చేయాలి

ప్రజాశక్తి-ఒగోలు క్రైం

ఎస్‌పి మల్లికగర్గ్

నిఘా వ్యవస్థను పటిష్టం చేసి గంజాయి మరియు మాదకద్రవ్యాలు, నాటుసారా తయారీ, అక్రమ మద్యం రవాణాను కట్టడి చేయాలని ఎస్‌పి మల్లికగర్గ్ పేర్కొన్నారు. శనివారం స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న కేసుల దర్యాప్తు వేగవంతం చేసి.. ముద్దాయిలను అరెస్టు చేయాలన్నారు. తగిన సమయంలో న్యాయస్థానంలో చార్జిషీట్లు దాఖలు చేయాలన్నారు. పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలని చెప్పారు. ప్రజారోగ్యానికి హనిచేసే నాటుసారా తయారీ ఉత్పత్తి మరియు విక్రయకేంద్రాలపై నిఘా పెట్టి పోలీస్ మరియు సెబ్ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించాలని తెలిపారు. ఇతర రాష్ట్రాల నుండి వచ్చే అక్రమ మద్యాన్ని అరికట్టాలన్నారు. సమావేశంలో ఎయస్‌పి అడ్మిన్ కె.నాగేశ్వరరావు, ఎస్ఇబి ఇఎస్ ఎ.ఆవులయ్య, ఎస్ఇబి అధికారులు యం.సుధీర్‌బాబు, ఎ.శ్రీనివాసులునాయుడు, సిఐ వంశీధర్, ఎస్ఇబి సిఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

జగన్ మళ్లీ సిఎం అవుతారు: మద్దిశెట్టి

ప్రజాశక్తి-దరిశి

రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా సంక్షేమానికీ, అభి వృద్ధికీ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్‌రెడ్డి పెద్దపీట వేశారని, వచ్చే ఎన్నికలలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ సోదరుడు మద్దిశెట్టి శ్రీధర్ అన్నారు. శనివారం స్థానిక ఆర్‌అండ్‌బి అతిథిగృహంలో 'జగనన్నే మా భవిష్యత్' పుస్తకాలను మద్దిశెట్టి శ్రీధర్‌కు నియోజకవర్గంలోని నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో మద్దిశెట్టి వేణుగోపాల్‌కు నియోజకవర్గ

పుస్తకాలు అందజేస్తున్న దృశ్యం

ప్రజలు మళ్లీ పట్టం కట్టాలన్నారు. ముందుగా దద్దాలమ్మ గుడిలో పూజలు నిర్వహించి.. గడియార స్తంభం వరకు పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. అక్కడ వైఎస్‌ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి.. నివాళులర్పించారు. కార్యక్రమంలో మద్దిశెట్టి రవీంద్ర, మండల కన్వీనర్లు పోలయ్య, శ్రీనివాసరెడ్డి, జయంతి, ఎదురు కోటిరెడ్డి, ఎంపిపిలు తాటికొండ శ్రీనివాసరావు, సునీత బ్రహ్మానందరెడ్డి, గోళ్లపాటి సుధారాణి అచ్చయ్య, జడ్‌పిటిసి మారం వెంకటరెడ్డి, మండలపార్టీ అధ్యక్షులు వెన్నపూస వెంకటరెడ్డి, రాష్ట్ర కార్పోరేషన్ డైరక్టరు కుమ్మిత అంజిరెడ్డి పాల్గొన్నారు.

ఆక్రమణకు గురైన పాఠశాల ఆట స్థలం

వైస్ ఎంపిపి భిక్షాలు

ప్రజాశక్తి-జరుగుమల్లి

జరుగుమల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆట స్థలం ఆక్ర మణకు గురైందని, దాతలిచ్చిన ఆట స్థలానికి ప్రహరీ నిర్మించి ఆక్రమణకు గురికాకుండా పరి రక్షించాలని జరుగుమల్లి వైస్ ఎంపిపి పులి భిక్షాలు కోరారు. జరుగుమల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపిపి బెల్లం నిర్మల సత్యన్నారాయణ అధ్యక్షతన శనివారం జరిగింది. వైస్ ఎంపిపి మాట్లాడుతూ జరుగు మల్లి ఇందిరా క్రాంతి పథం నుంచి

మాట్లాడుతున్న వైస్ ఎంపిపి భిక్షాలు

32 గేదెలను లబ్ధిదారులకు రూ.లక్ష చొప్పున కొనిపించారని, ఆ గేదెలు ఇప్పుడు పాలు ఇవ్వడం లేదన్నారు. రూ.50 వేలు విలువైన రూ.లక్షకు కొనిపించడంతో పాడి గేదెలు కొన్నవారు మోసపోయామని బాధపడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఓ పి.రామకృష్ణ, జడ్‌పిటిసీ మాతంగి చంద్రలీల, ఎంపీటీసీలు పాటిబండ్ల భవాని, బెల్లం భానుప్రియ, పైడిపాడు సర్పంచి నాగినేని భాస్కరచౌదరి, కామేపల్లి వైద్యాదికారి జి.రేష్మి, పశు వైద్యాధికారి అరుణ, వ్యవసాయాధికారి డి. యుగంధరరెడ్డి, విద్యుత్ హర్ధీష్, పిఆర్ ఏఈ కోటా శ్రీహరి, ఆర్‌డబ్ల్యుయస్ ఏఈ రమేష్ పాల్గొన్నారు.

కార్యాలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న బూచేపల్లి, బుర్రా

జడ్‌పిటిసి క్యాంప్ కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి-వెలిగండ్ల

రాష్ట్రంలో వైసిపి పాలనలోనే రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని ఒంగోలు జిల్లా పరిషత్ ఛైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ పేర్కొన్నారు. శనివారం వెలిగండ్లలోని జడ్‌పిటిసి క్యాంప్ కార్యాలయ ప్రారంభోవత్సము కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వెలిగండ్ల మండలం అభివృద్ధికి జిల్లా పరిషత్ నిధులతో తన వంతు సహకారాన్ని అందిస్తానన్నారు. శాసనసభ్యులు బుర్రా మధుసూదన్‌యాదవ్ మాట్లాడుతూ సిఎం జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రలు ఇచ్చిన హామీలను నూటికీ నూరుశాతం పూర్తి చేస్తారన్నారు. జడ్‌పిటిసి గుంటక తిరుపతిరెడ్డి మాట్లాడుతూ వెనుకబడిన వెలిగండ్ల మండలానికి జడ్‌పి నిధులు కేటాయించి అభివృద్ధికి చేయూతనివ్వాలని కోరారు. అందుకు జడ్‌పి ఛైర్మన్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర రెడ్డి కార్పోరేషన్ ఛైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి, దర్శి మాజీ శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, రాష్ట్ర ఆరేకటిక ఛైర్మన్ దాదా లక్ష్మీ, ఎంపిపి రామన మహాలక్ష్మీ, వైస్‌ఎంపిపిలు తాతపూడి మేరిపుష్పా, వై.భారతి, రాష్ట్ర ముదిరాజ్ కార్పోరేషన్ డైరెక్టర్ తిప్పనబోయిన పద్మావతి, మాజీ జడ్‌పిటిసి రామన తిరుపతిరెడ్డి, ఎంపిటిసి చిలకల వెంకటేశ్వరరెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షులు కాకర్ల వెంకటేశ్వర్లు, మాజీ సింగిల్‌విండో అధ్యక్షులు పొల్లా సుబ్రమణ్యం, నాగూర్‌యాదవ్, దేవసహాయం, తాతపూడి సురేష్, నల్లపోతుల చెన్నక్రిష్ణ, గంజి రవీంద్రారెడ్డి, కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, బిసిసెల్ అధ్యక్షులు ఎలిక రమణయ్య, బొబ్బా వెంకటరెడ్డి, ఎంపిటిసిలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి-దరిశి

స్థానిక మార్కెట్ యార్డు ఆవరణలో ఉన్న వైఎస్‌ఆర్ హెల్త్ క్లినిక్‌లో నూతనంగా ఏర్పాటుచేసిన ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయాన్ని స్థానిక ఎమ్మెల్యే డాక్టరు మద్దిశెట్టి వేణుగోపాల్ సోదరుడు మద్దిశెట్టి శ్రీధర్ శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో సిడిపిఓ సిహెచ్ భారతి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు అనూరాధ, సునీత, హైమావతి, కార్యకర్తలు పాల్గొన్నారు.

98 బేళ్లు తిరస్కరణ

ప్రజాశక్తి-కొండపి

కొండపి వేలం కేంద్రంలో శనివారం నాడు అమ్మకానికి వచ్చిన పొగాకు బేళ్లు 1093 ఉన్నాయని వేలం నిర్వహణాదికారి ఎస్.రామారావు తెలిపారు. వేలం కేంద్రానికి 1093 బేళ్లు రాగా.. 995 బేళ్లు కొనుగోలు చేశారు. మిగిలిన 98 బేళ్లు తిరుగు ముఖం పట్టాయి. అందులో అత్యధక ధర రూ.200, అత్యల్ప ధర రూ.150, సరాసరి ధర రూ.197.82 పలికిందన్నారు.

నేడు పెరిదేపిలో మెగా ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-కొండపి

కొండపి మండలంలో మల్టీస్పెషాలిటీ వైద్య సేవలు అందించడానికి ఆదివారం నాడు ప్రముఖ వైద్య నిపుణులు వస్తున్నట్లు భగత్ సింగ్ విజ్ఞాన కేంద్రం కమిటీ సభ్యులు తెలిపారు. వైద్య శిబిరానికి ప్రగతి నర్సింగ్‌హోమ్ వైద్యులు డాక్టర్ బి.హరిబాబు, శ్రీరామ్ సూపర్ స్పెషాలిటి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ చాపల వంశీకృష్ణ, డాక్టర్ చాపల శాంతకుమారి, డాక్టర్ శివప్రసాద్, డాక్టర్ నాగిడి కుమార్, డాక్టర్ సానల ధీరజ్‌బాబు, డాక్టర్ సున్నపు విజయ్‌కుమార్, డాక్టర్ సున్నపు నవీన, డాక్టర్ పొక్కిన ఏడుకొండలు వస్తున్నారని అన్నారు. కార్యక్రమ ప్రారంభానికి ముఖ్యఅతిథిగా విజయవాడ డిప్యూటీ కలెక్టర్ ఇ.మురళి, రిమ్స్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్.యం.భగవాన్‌నాయక్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి ఎస్.రాజ్యలక్ష్మి వస్తున్నారని తెలిపారు.

వివాదాలకు తావులేకుండా తిరునాళ్ల జరుపుకోవాలి

ప్రజాశక్తి-టంగుటూరు

టంగుటూరు పంచాయతీ పరిధిలోని ముదిరాజ్ కాలనీలో కోదండ రామస్వామి దేవాలయాన్ని మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావు శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల, మతాలకతీతంగా, ఎలాంటి వివాదాలకు తావు లేకుండా కాలనీవాసులు తిరునాళ్ళను ఘనంగా నిర్వహించుకోవాలని పోతుల రామారావు ఆకాంక్షించారు. కార్యక్రమంలో దేవస్థానం అర్చకులు, స్థానిక నాయకులు రుద్రబోయిన రమణయ్య, అనుమల రమేష్ పాల్గొన్నారు.

ఆదివారం కూడా అప్లికేషన్లు స్వీకరిస్తాం: సిడిపిఒ

ప్రజాశక్తి-పంగులూరు

మిషన్ వాత్సల్య పథకం అప్లికేషన్లు ఆదివారం కూడా తీసుకుంటామని, ఐసిడిఎస్ కొరిశపాడు ప్రాజెక్ట్ సిడిపిఒ కృష్ణకుమారి తెలిపారు. ఈ మేరకు శనివారం సాయంత్రం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. మిషన్ వాత్సల్య పథకం అప్లికేషన్లు ఈ నెల 30వ తేదీ వరకు తీసుకుంటామన్నారు. ఆదివారం నాడు ఆఫీసుకు సెలవైనప్పటికీ అప్లికేషన్లు తీసుకునేందుకు సిబ్బంది ఆఫీసులో అందుబాటులో ఉంటారని ఆమె తెలిపారు. వాత్సల్య పథకం అప్లికేషన్ తీసుకొచ్చేవారు అందులో నిబంధనల ప్రకారం అన్ని సర్టిఫికెట్లుతో ఉన్న అప్లికేషన్ ఆదివారం సాయంత్రం ఐదు గంటల్లోపు కొరిశపాడులోని తమ కార్యాలయానికి తీసుకురావాలని ఆమె కోరారు.

కాలువ కట్టలనూ వదలడం లేదు

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

బాపట్ల మండల పరిధిలోని గుడిపూడి గ్రామంలో అక్రమంగా మట్టి తవ్వకాలు చేస్తున్నారు. ప్రొక్లైన్ల ద్వారా భారీ టిప్పర్లకు నింపి పక్క మండలాలకు తరలిస్తున్నారు. పనిలో పనిగా చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ట్రాక్టర్ మట్టి రూ.2 వేలు చొప్పున అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. తమకు అన్ని అనుమతులు ఉన్నాయని చెబుతున్నప్పటికీ, సంబంధిత శాఖ ద్వారా పంచాయతీకి ఎటువంటి పత్రాలు అందలేదు. ఎక్కడైనా మట్టి తవ్వకాలు చేయాలంటే మైనింగ్ శాఖ ద్వారా అనుమతులు పొందాలి. ఈ విషయాన్ని పంచాయతీకి తెలిపి సంబంధిత పత్రాలు అందించాలి. అభ్యంతరాలు ఏమన్నా ఉంటే పంచాయతీ ద్వారా సరిచేసిన తర్వాతనే తవ్వకాలు చేపట్టాల్సి ఉంటుంది. అయితే అలాంటివేమీ లేకుండానే ఇక్కడ మట్టిని తవ్వేస్తున్నారు. వ్యవసాయ కాలువ అంచున కట్ట తవ్వడం వలన భవిష్యత్తులో కట్ట బలహీనపడి పంట పొలాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉంది. ఏదేమైనా సంబంధిత అధికారులు అక్రమంగా చేస్తున్న తవ్వకాలపై గట్టి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

మట్టిని అక్రమంగా తవ్వుతున్న పొక్లెయిన్, తరలించేందుకు సిద్ధంగా టిప్పర్

14న కెఆర్‌కెలో పూర్వ విద్యార్థుల సమావేశం

ప్రజాశక్తి-అద్దంకి

సింగరకొండ కట్టా రామ కోటేశ్వరరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మే 14వ తేదీన పూర్వ విద్యార్థుల సమావేశం నిర్వహిస్తున్నట్లు కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు దామ హనుమంతరావు, కార్యదర్శి జ్యోతి రమేష్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాల రెండు విడతలు న్యాక్ గుర్తింపులో పూర్వ విద్యార్థుల కృషి అపూర్వమైనదని అన్నారు. త్వరలో మూడో విడత న్యాక్ గుర్తింపు కోసం కళాశాల సిద్ధమవుతున్న సందర్భంలో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. గత నాలుగు దశాబ్దాలుగా వేలాదిమంది విద్యనభ్యసించి వివిధ హోదాల్లో స్థిరపడిన అన్ని బ్యాచుల విద్యార్థులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ వి మోహనరావు మాట్లాడుతూ న్యాక్ గుర్తింపు కోసం పూర్వ విద్యార్థుల సలహాలు, సూచనలతో మంచి గ్రేడ్ సాధిస్తామని తెలిపారు. పూర్వ విద్యార్థులు అందరూ ఈ సమావేశంలో పాల్గొనాలని కన్వీనర్ డాక్టర్ కె ప్రభుదాసు కోరారు.

నీటి కొరత లేకుండా చూడాలి

ప్రజాశక్తి-అద్దంకి

వేసవి దృష్ట్యా పట్టణంలోని ప్రజల అవసరాలకు తగ్గట్టుగా నీటి కొరత లేకుండా చూడాలని, అవసరమైతే ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేయాలని పురపాలక సంఘం చైర్ పర్సన్ ఎల్ ఎస్తేరమ్మ అధికారులకు సూచించారు. అద్దంకి పురపాలక సంఘం కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో చైర్‌పర్సన్ ఎల్ ఎస్తేరమ్మ అధ్యక్షతన శనివారం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కౌన్సిల్ ఆమోదం కోసం పొందుపరిచిన 68 అభివృద్ధి అంశాలతో పాటు 2023–24 వార్షిక బడ్జెట్ జమ ఖర్చుల అంచనాల బడ్జెట్‌ను మున్సిపల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అర్జునరావు సభ్యులకు చదివి వినిపించారు. పట్టణంలోని 20 వార్డుల్లో చేపడుతున్న అభివృద్ధి అంశాలకు కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు. 4, 12 వార్డుల టిడిపి కౌన్సిలర్లు ఎం తిరుపతమ్మ, అత్తులూరి రమేష్ వేసవి తీవ్రత దృష్ట్యా తమ వార్డుల్లో నీటి కొరత ఎక్కువగా ఉందని, మున్సిపల్ వాటర్ అరకొరగా వస్తున్నందున 2,12 వార్డుల్లోని ప్రజల నీటి అవసరాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని అధికారులను కోరారు. మేనేజర్ శ్రీదేవి మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి నీటి కొరత లేకుండా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్లు డి పద్మేశ్, కె అనంతలక్ష్మి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, ఏఈ రోహిణి, టిపిఎస్ నారాయణ రావు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అద్దంకి మున్సిపల్ చైర్‌పర్సన్ ఎస్తేరమ్మ

వైసిపి పాలనను విశ్వసిస్తున్న ప్రజలు

విలేకరుల సమావేశంలో ఇన్‌చార్జి కరణం వెంకటేష్

ప్రజాశక్తి-చీరాల

రాష్ట్రవ్యాప్తంగా వైసిపి పాలనను ప్రజలు ఎంతో విశ్వసిస్తూ స్వాగతిస్తున్నారని నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్ బాబు అన్నారు. శనివారం రామకృష్ణాపురంలోని క్యాంప్ కార్యాలయంలో జగనన్నే మా భవిష్యత్తు విజయవంతంపై ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం ఆదివారంతో ముగుస్తుందని అన్నారు. ఇప్పటి వరకు కోటి నలభై లక్షల మంది కుటుంబాలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నాయని తెలిపారు. కోటి పది లక్షల మంది నుంచి మిస్డ్ కాల్స్ వచ్చాయని అన్నారు. చీరాలలో 73,042 కుటుంబాలు విశ్వాసం వెలిబుచ్చాయన్నారు. మరో 55,316 మంది మిస్డ్ కాల్స్ ఇచ్చారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో మరలా ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని గెలిపించుకుంటామనే ఆశాభావం వ్యక్తం చేస్తున్నామని తెలిపారు. అనంతరం మిస్డ్ కాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కీర్తి వెంకట్రావు, మండల నాయకులు బుర్ర సాంబశివరావు, శివ, గవిని శ్రీనివాసరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కరణం వెంకటేష్ తదితరులు

పర్యాటకుల భద్రతే లక్ష్యంగా విధులు: ఎస్పీ

ప్రజాశక్తి-చీరాల: పర్యాటక ప్రాంతాలు, పుణ్య క్షేత్రాలలో ప్రజల భద్రతే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం టూరిస్ట్ పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నది. అందులో భాగంగా బాపట్ల జిల్లా చీరాల పట్టణ సమీపంలో ఉన్న రామాపురం బీచ్ వద్ద నిర్మిస్తున్న టూరిస్ట్ పోలీస్ ఔట్ పోస్ట్‌ను జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఏప్రిల్ 29 శనివారం పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ రామాపురం బీచ్ వద్దకు విచ్చేసే పర్యాటకులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తినా పోలీస్ సిబ్బంది తక్షణ సహాయ సహకారాలను అందిస్తూ 24 గంటలు అందుబాటులో ఉండేవిధంగా టూరిస్ట్ పోలీస్ ఔట్‌పోస్ట్‌ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా బీచ్ పరిసరాలపై పటిష్ట నిఘా ఉంచడానికి వాచ్ టవర్స్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. వీటిని త్వరలో ప్రారంభిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు.

పసుపును పరిశీలిస్తున్న జొన్న శివశంకర్ తదితరులు

పసుపు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-భట్టిప్రోలు

పసుపు సాగు చేసిన రైతులు కనీస గిట్టుబాటు ధర లేక అల్లాడుతున్నారని, ప్రభుత్వం ప్రకటించిన విధంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర కల్పించాలని ఏపి రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి జొన్నా శివశంకరరావు డిమాండ్ చేశారు. శనివారం కొల్లూరు, భట్టిప్రోలు మండలాల్లోని పోతార్లంక, తిప్పలకట్ట, జువ్వలపాలెం తదితర లంక గ్రామాలలో ఆయన పర్యటించారు. ఇప్పటికే కురిసిన వర్షాలకు పసుపు తడిసి రంగు మారి రైతన్న ఆందోళన చెందుతుండగా పసుపు క్వింటా 4,800 నుంచి 5,200 మించి కొనకపోవటం వలన తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. 2021లో ప్రభుత్వం పసుపుకు 6,850 మద్దతు ధరను ప్రకటించిందని, దానికనుగుణంగా పసుపు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. దీనికి గాను మే నెల 3వ తేదీన దుగ్గిరాల పసుపు యార్డ్ సమీపంలోని పసుపు వర్తక సంఘం భవనం, బోస్ సెంటర్లో పసుపుకు 10 వేలు డిమాండ్‌తో జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని కోరారు. రైతు సంఘం గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు ములకా సాంబిరెడ్డి మాట్లాడారు. రైతు సంఘం బాపట్ల జిల్లా అధ్యక్షులు వేములపల్లి వెంకట్రామయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బి సుబ్బారావు, కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు టి సురేష్, సిఐటియు భట్టిప్రోలు కార్యదర్శి జి సుధాకర్, నాయకులు బిఎల్‌కె ప్రసాద్ తదితరులు ఉన్నారు.

సొసైటీ అధ్యక్షుల ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న కృష్ణచైతన్య

వైసిపిది రైతు ప్రభుత్వం: కృష్ణ చైతన్య

ప్రజాశక్తి-సంతమాగులూరు

రైతులకు సకాలంలో రుణాలు అందిస్తూ, వారు పండిస్తున్న పంటలకు గిట్టుబాటు ధరలు కల్పిస్తున్న ఏకైక రైతు ప్రభుత్వం వైసీపీదేనని రాష్ట్ర శాప్ నెట్ కార్పొరేషన్ చైర్మన్, వైసిపి అద్దంకి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బాచిన కృష్ణ చైతన్య అన్నారు. శనివారం మండలంలోని సజ్జాపురం గ్రామంలో సొసైటీ అధ్యక్షులుగా షేక్ మహబూబ్ సుభాని, డైరెక్టర్లు పసుపులేటి భాస్కరరావు, గంధం నాగేశ్వరరావుల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో చైతన్య ముఖ్య అతిథిగా మాట్లాడారు. గతంలో సొసైటీ అధ్యక్షుడిగా పనిచేసిన ఆదిరెడ్డి రైతులకు రుణాలు మూడు కోట్ల రూపాయలు నుంచి ప్రారంభించి, 10 కోట్ల రూపాయల రుణాల వరకు రైతులకు అందజేశారన్నారు. నూతనంగా ఎన్నికైన వారు గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించి, సొసైటీకి, గ్రామానికి మంచిపేరు తేవాలని కోరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, తన తండ్రి దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయాలను కొనసాగిస్తూ, రైతు బాంధవుడుగా నిలిచాడన్నారు. అనంతరం గురిజేపల్లి గ్రామంలో పెరుమాళ్ల హనుమంతరావు ఆధ్వర్యంలో రూ.40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి అడవి శ్రీనివాసరావు, వైసీపీ మండల కన్వీనర్ చింతా రామారావు, చింతా శ్రీధర్, బొల్లినేని రామకృష్ణ, నాగబోతు రామాంజనేయులు, సర్పంచి గుంటి పెద్దబ్బాయి, ఒరుగంటి కోటిరెడ్డి, అట్లా పెద్ద వెంకటరెడ్డి, దుద్దేల గాలెయ్య, వెంకట్రావు, విప్పల మునసలారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాస్కులు, శానిటైజర్లు పంపిణీ

ప్రజాశక్తి-వేటపాలెం: సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, చీరాలలో జాతీయ సేవా విభాగం వారి ఆధ్వర్యంలో కోవిడ్–19 పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు ఒక ప్రకటనలో తెలియజేశారు. కళాశాల జాతీయ సేవ విభాగం వారి వారోత్సవాల సందర్భంగా ఆరో రోజు శనివారం కళాశాల పరిసర ప్రాంతాలలో, జబ్బార్ కాలనీలో కోవిడ్–19పై అవగాహన కల్పించి, మాస్కులను, శానిటైజర్లను పంపిణీ చేసినట్లు కళాశాల ప్రధాన అధ్యాపకులు డాక్టర్ మొయిద వేణు గోపాలరావు తెలిపారు. రానున్న రోజులలో కోవిడ్–19 మళ్ళీ వ్యాపించే అవకాశం ఉన్నందున విద్యార్థులు కోవిడ్–19 నివారణా చర్యలను తీసుకోవాలని, ప్రతి ఒక్కరూ మాస్క్, శానిటైజర్లు ఉపయోగించాలని తెలిపారు. ఈ కార్యక్రమం జాతీయ సేవా విభాగం ప్రోగ్రామ్ కన్వీనర్ డి జ్యోతి స్వరూప్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

లూకయ్య మృతికి కెవిపిఎస్ సంతాపం

ప్రజాశక్తి-చీరాల

ఉపాధ్యాయ ఉద్యమ సీనియర్ నాయకులు, కెవిపిఎస్ నాయకులు పంది లూకయ్య మతికి కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి జోహార్లు అర్పించారు. ఉపాధ్యాయ ఉద్యమ సీనియర్ నాయకులు, యూటీఎఫ్ ప్రకాశం జిల్లా మాజీ కార్యదర్శి పంది లూకయ్య గారు అనారోగ్యంతో మృతి చెందారు. వారు 1974లో చీరాల మునిసిపాలిటీలో ఉపాధ్యాయుడిగా జీవితం ప్రారంభించి రిటైర్మెంట్ వరకు అవిశ్రాంతంగా పని చేశారని పేర్కొన్నారు. చీరాల యూటీఎఫ్ వ్యవస్థాపక సభ్యుడిగా, నాయకుడిగా వివిధ క్యాడర్లలో పనిచేశారన్నారు. యూటీఎఫ్‌లో కొనసాగుతూనే 1988 నుంచి చీరాల ప్రాంతంలో జన విజ్ఞాన వేదిక వ్యవస్థాపకులలో ప్రముఖంగా పనిచేశారని అన్నారు. 1998లో కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం చీరాలలో వ్యవస్థాపక కన్వీనర్‌గా పని చేస్తూ దళితుల సమస్యలపై కృషి చేశారని పేర్కొన్నారు. చీరాల ప్రాంతంలో విద్యార్థులకు ఉచిత స్పోకెన్ ఇంగ్లీషు శిక్షణ పెట్టారని తెలిపారు. 2002 నుంచి గుర్రం "జాషువా సాహితీ సమితి"ని స్థాపించి అనేక సాహితీ సభలు నిర్వహించారు. మధ్యతరగతి ఉద్యోగులతో ప్రోగ్రెసివ్ స్టడీ సర్కిల్స్ నిర్వహించారు. వారికి కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం నివాళి అర్పిస్తున్నది.

1న మార్కాపురంలో ప్రత్యేక స్పందన

డిఆర్ఒ ఆర్.శ్రీలత వెల్లడి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా నిర్వహించే 'ప్రత్యేక స్పందన' కార్యక్రమాన్ని మే 1వ తేదీ సోమవారం మార్కాపురంలో నిర్వహించనున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి ఆర్.శ్రీలత ఓ ప్రకటనలో తెలిపారు. కాలేజీ రోడ్డులోని భారత్ పెట్రోలియం బంక్ పక్కన ఉన్న సౌజన్య కన్వెన్షన్ హాలును వేదికగా నిర్ణయించినట్లు తెలిపారు. ఉదయం 10:30 గంటల నుంచి ప్రత్యేక స్పందన కార్యక్రమం ప్రారంభమవుతుందని, పరిసర ప్రాంత ప్రజలు వినియోగించుకోవాలని ఆమె సూచించారు.

రీసర్వేని ప్రారంభిస్తున్న తహశీల్దార్ మురళి

మండువవారిపాలెంలో రీసర్వే ప్రారంభం

ప్రజాశక్తి-ఒంగోలు క్రైం

భూముల రీసర్వే కార్యక్రమాన్ని మండల పరిధిలోని మండువవారిపాలెం గ్రామంలో ఒంగోలు తహశీల్దార్ మురళి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరిహద్దు సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో భూ రీసర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. అత్యాధునికమైన డ్రోన్ ద్వారా రీసర్వే చేస్తున్నట్లు తెలిపారు. పారదర్శకంగా ఎటువంటి తప్పులు లేకుండా సరిహద్దులను గుర్తించడం జరుగుతుందన్నారు. గ్రామంలో రీసర్వే చేయడానికి సిబ్బంది వచ్చినప్పుడు రైతులు తమ పాస్ పుస్తకాలను, డాక్యుమెంట్లను వారికి చూపించాలని కోరారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

మోడీ విధానాలను ప్రతిఘటించేందుకు

ప్రజలు ఉద్యమాల్లోకి రావాలి

సిపిఐ, సిపిఎం రాష్ట్ర నాయకులు జి.ఈశ్వరయ్య, పూనాటి ఆంజనేయులు

ప్రజాశక్తి-కొండపి

మాట్లాడుతున్న పూనాటి ఆంజనేయులు

మతోన్మాదుల అండతో దేశ సంపదనంతా కార్పోరేట్ శక్తులకు కట్టబెడుతున్న మోడీ విధానాలను ప్రతిఘటించేందుకు ప్రజలు ఉద్యమాల్లోకి రావాలని సిపిఐ రాష్ట్ర నాయకులు జి.ఈశ్వరయ్య, సిపిఎం రాష్ట్ర నాయకులు పూనాటి ఆంజనేయులు పిలుపునిచ్చారు. శనివారం కొండపిలో జరిగిన ప్రచాభేరి బహిరంగ సభలో వారు మాట్లాడారు. ప్రకృతి వనరులైన అడువులు, భూములు, భూగర్భంలోని బొగ్గు గనులు, రంగురాళ్లు, ముగ్గురాళ్ల గనులు, బంగారం, బాక్సైటు మొదలైన గనులన్నీ అదానీకి మోడీ ప్రభుత్వం అప్పగించిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు, రైల్వేలు, బ్యాంకులు, ఇన్సూరెన్స్ సంస్థలు, విమానయానాలు, ఆయిల్ నిక్షేపాలు, విద్యుత్తు ఉత్పత్తి కేంద్రాలు, పోర్టులు ఏవీ మిగలకుండా కార్పొరేట్లకు కట్టబెడుతున్నారని విమర్శించారు. మరో వైపు 65 శాతం మంది ప్రజలు ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయ రంగాన్ని కూడా విదేశీ స్వదేశీ సామ్రాజ్యవాదులకు అప్పగించే చట్టాలు తెచ్చారని పేర్కొన్నారు. ప్రజా పోరాటాలతో తాత్కాలికంగా వెనక్కు తగ్గినా, దొంగ చాటుగా అదే చట్టాలు అమలు చేస్తున్నారని తెలిపారు. కష్టజీవులకు కాస్తోకూస్తో ఆసరాగా ఉన్న ఉపాధి హామీ చట్టానికి నిధులు తగ్గించి నిర్వీర్యం చేస్తున్నారని పేర్కొన్నారు. ఇటువంటి ప్రజా సమస్యలను ప్రశ్నిస్తున్న వారిని, పోరాడుతున్న వారిని కేంద్ర ప్రభుత్వం నిరంకుశ విధానాలతో పీక నొక్కే చర్యలకు పాల్పడుతోందన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి యంఎల్.నారాయణ, సిపియం జిల్లా నాయకులు కంకణాల ఆంజనేయులు, సిపిఎం ,సిపిఐ నాయకులు కె.వీరారెడ్డి, ఆర్.వెంకటరావు, జి.శ్రీనివాసులు మాట్లాడారు. సభకు సిపిఎం మండల కార్యదర్వి కెజి మస్తాన్ , సిపిఐ మండల కార్యదర్శి ఆర్.లక్ష్మి అధ్యక్షత వహించారు. సభకు ముందుగా ప్రజానాట్య మండలి కళాకారులు పాడిన గీతాలు ఆలోచింపజేశాయి. కార్యక్రమంలో సిపిఎం, సిపిఐ నాయకులు వి.మోజస్, బాలకోటయ్య, ప్రభాకర్, అంగలకుర్తి బ్రహ్మయ్య, గుమ్మళ్ల వెంకటేశ్వర్లు, మల్లెల కొండయ్య, అంగలకుర్తి సూరిబాబు పాల్గొన్నారు.

మెరుగైన జీవనోపాధికే ఆర్థిక సాయం: కలెక్టర్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

వివిధ పథకాల ద్వారా ప్రభుత్వం చేస్తున్న ఆర్థిక సహాయాన్ని మెరుగైన జీవనోపాధి కోసం స్వశక్తి సంఘాల మహిళలు వినియోగించుకునేలా చూడాలని కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ స్పష్టం చేశారు. ఈ దిశగా నిరంతరం పర్యవేక్షించాలని డిఆర్‌డిఏ అధికారులను ఆయన ఆదేశించారు. స్థానిక టిటిడిసిలో డిఆర్‌డిఏ, వైఎస్ఆర్ క్రాంతి పథం పనితీరుపై శనివారం ఆయన ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇతర జిల్లాలతో పోలిస్తే ప్రకాశం జిల్లా ఎస్.హెచ్.జి. గ్రేడింగ్, మన జిల్లాలోని మండలాల వారీగా గ్రేడింగ్ స్థితిగతులను ఈ సందర్భంగా కలెక్టర్ దినేష్‌కుమార్ పరిశీలించారు. సమావేశంలో డిఆర్‌డిఏ పీడీ బి. బాబూరావు, మెప్మా పీడీ రవికుమార్, హౌసింగ్ పీడీ పేరయ్య డిపిఎంలు, ఏసిలు, ఎపిఎంలు, సిసిలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్

'సప్లిమెంటరీ'కి విద్యార్థులను

సన్నద్ధం చేయండి

- ఫలితాలు నిరాజనకంగా వస్తే కఠిన చర్యలు

- అధికారులకు కలెక్టర్ దినేష్‌కుమార్ ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలు రాసే విద్యార్థులందరూ ఉత్తీర్ణత సాధించేలా వారిని సన్నద్ధం చేయాలని కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. పరీక్షలకు ఉన్న ఈ మూడు వారాల సమయాన్ని ఈ దిశగా సద్వినియోగం చేసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ఇంటర్ ఉత్తీర్ణత శాతం: తక్కువగా ఉన్న ప్రభుత్వ, ఎయిడెడ్, కెజిబివి, ప్రభుత్వరంగంలోని జూనియర్ కాలేజీల ప్రిన్సిపాళ్లతో శనివారం ఆయన స్థానిక ఏకె,వికె కళాశాలలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఫెయిల్ అయిన విద్యార్థులు డిప్రెషన్‌కు గురికాకుండా ముందుగా వారిలో మనోధైర్యం నింపి సప్లిమెంటరీ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించగలమనే ధైర్యం నింపాలని దిశా నిర్దేశం చేశారు. ఈ దిశగా వారిని సన్నద్ధం చేసేలా ప్రత్యేక ప్రణాళిక రూపొందించి సబ్జెక్టులు బోధించాలని ఆయన స్పష్టం చేశారు. సప్లిమెంటరీ ఫలితాలు నిరాశాజనకంగా వస్తే ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తీసుకుంటానని ఆయన హెచ్చరించారు. వెనుకబడిన విద్యార్థులను ఉద్దేశించి "స్లో లెర్నర్స్" అనే పదం ఉపయోగించవద్దని, వారిని "ఫ్యూచర్ లెర్నర్స్" గా భావించాలని సూచించారు. ప్రాధాన్యత కలిగిన, సులభంగా అర్థమయ్యే అంశాలను ఈ 21 రోజులలో విద్యార్థులకు బోధించడంతోపాటు వాటిని తగిన విధంగా పరీక్షలో రాసేలా (ప్రజెంటేషన్) ప్రాక్టీస్ చేయించాలన్నారు. ప్రతి విద్యార్థిపై వ్యక్తిగతంగా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. వచ్చే మూడు వారాలకు సంబంధించి విద్యార్థులు, టీచర్ల హాజరు వివరాలను ప్రతి రోజూ తనకు నివేదించాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో ఆర్‌జెడి వివి సుబ్బారావు, ఆర్ఐఒ సైమన్ విక్టర్, డిఈఒ పి.రమేష్. డివిఈఒలు ఎస్వి సుబ్బారావు, కె. ఆంజనేయులు, ఏఎల్ఎస్ కోఆర్డినేటర్ వి. సుబ్బారావు, కెజిబివిల నియంత్రణ అధికారి మాధవి పాల్గొన్నారు.

కౌన్సిల్‌లో చర్చంతా కుక్కలపైనే..

- నెలలో 50 మందికి పైగా శునకాల దాడికి గురవుతున్న పరిస్థితి
- గ్రామ సింహాల దాడులతో కూలీలకు మరిన్ని ఇబ్బందులు
- కుక్కలను అడవుల్లో వదిలేయడం లేదా శస్త్ర చికిత్స ద్వారా నియంత్రణే మార్గం
- కౌన్సిల్‌లో సభ్యులు, అధికారుల అభిప్రాయం

ప్రజాశక్తి-మార్కాపురం

మాట్లాడుతున్నచైర్మన్ బాలమురళీకృష్ణ

'మార్కాపురం మున్సిపాలిటీ నుంచి నెలలో 50 మందికి తగ్గకుండా కుక్కల దాడిలో గాయపడి ప్రభుత్వ వైద్యశాలకు టీకాల కోసం వెళుతున్నారు. కూలీలు కుక్కల దాడిలో గాయపడి... కూలీ పనులకు వెళ్లలేక పస్తులుంటున్నారు. కుక్కల నియంత్రణ ఎలా సాధ్యమనే విషయంపై ఆలోచించాల్సి వచ్చింది' అని మున్సిపల్ ఛైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీకృష్ణ చెప్పారు. మార్కాపురం మున్సిపాలిటీలో నానాటికీ పెరుగుతున్న కుక్కల బెడదతో ప్రజలు బెంబేలెత్తుతున్న నేపథ్యంలో శనివారం సాయంత్రం స్థానిక పొట్టి శ్రీరాములు కౌన్సిల్ హాలులో మున్సిపల్ ఛైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీక్రిష్ణ అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశం ఆసాంతం కుక్కల బెడద గురించి తప్ప మరో అంశం ప్రస్తావనకు రాలేదు. ఛైర్మన్ చిర్లంచెర్ల మాట్లాడుతూ ఏదొక ప్రదేశంలో కుక్క కాటుకు గురవ్వాల్సిన పరిస్థితి మార్కాపురంలో నెలకొందన్నారు. కుక్కల బెడద ఇలా ఉండగా బ్లూ క్రాస్ సొసైటీ వారు మూగజీవాలంటే వాటిని సంరక్షించాలని కేసులు వేయడంతో ఏమి చేయలేని స్థితిలో అధికారులు ఉన్నారన్నారు. చిన్నారులు కుక్కల దాడికి బలైపోయే ప్రమాదం ఏర్పడిందన్నారు. అందుకే ఈ సమావేశంలో పశు సంవర్థక శాఖ నుంచి అధికారులను పిలిపించినట్లు చెప్పారు. సమావేశంలో పశు సంవర్ధక శాఖ ఉప సంచాలకులు వెంకటసుబ్బయ్య మాట్లాడారు. కుక్కలను పట్టుకుని అడవుల్లో వదిలేయడం లేదా కుటుంబ నియంత్రణ వంటి శస్త్ర చికిత్సలతో ఉత్పత్తిని తగ్గించడం వంటి చర్యలతో నివారణ సాధ్యమన్నారు. శస్త్ర చికిత్స తమ పరిధిలో లేదన్నారు. తిరుపతిలో దీనికి ప్రత్యేక వైద్యుల బృందం ఉందన్నారు. కేరళలో కుక్కల కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలపై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. మున్సిపల్ శాఖ అధికారులు సహకరిస్తే ఆ బృందాన్ని రప్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కుక్కలు, పందులు, కోతుల బెడద నివారించడం తమ శాఖ పని కాదన్నారు. కమిషనర్ బిఎస్ గిరికుమార్ మాట్లాడుతూ కుక్కల నివారణకు సహకరిస్తామన్నారు. 9వ వార్డు కౌన్సిలర్ మొఘల్ సిరాజ్‌తుల్లా బేగ్ కూడా కుక్కల నివారణకు వీలైనంత త్వరగా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ చాతరాజుపల్లి అంజమ్మ శ్రీనివాస్, సీనియర్ కౌన్సిలర్లు డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ, బుశ్శెట్టి నాగేశ్వరరావు, మున్సిపల్ మేనేజర్ ఎస్.శ్రీనివాసన్, డిఇ షేక్ సుభానీ, ఏఇ పి.ఆదినారాయణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ షేక్ నాయబ్ రసూల్ తదితరులు పాల్గొన్నారు. సమావేశానికి టిడిపి కౌన్సిల్ సభ్యులతో పాటు అధికార పార్టీకి చెందిన కౌన్సిలర్లు అధిక మంది డుమ్మా కొట్టారు.

కోవిడ్ కార్మికులకు

వేతన బకాయిలు చెల్లించాలి

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

వినతిపత్రం ఇస్తున్న నాయకులు

నగరపాలక సంస్థలో పనిచేసే కోవిడ్ కార్మికులకు వేతన బకాయిలు చెల్లించాలని, ఆప్కాస్‌లో చేర్చి వేతన సవరణ చేయాలని కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్ మనోహర్‌రెడ్డికి ఎపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) నాయకులు శనివారం వినతిపత్రం ఇచ్చారు. ఈసందర్భంగా యూనియన్ నగర వర్కింగ్ సెక్రటరి శ్రీరామ శ్రీనివాసరావు మాట్లాడుతూ కోవిడ్ కార్మికులకు గత నాలుగు మాసాలుగా వేతనాలు బకాయిలు ఉన్నట్లు తెలిపారు. పెండింగ్ బకాయిలు వెంటనే ఇప్పించాలని కోరారు. కోవిడ్ కార్మికులను ఆప్కాస్‌లో చేర్చమని గతంలో కలెక్టర్‌ను కోరామని వివరించారు. అప్పట్లో అసిస్టెంట్ కమిషనర్ కార్మికులను ఆప్కాస్‌లో చేర్చేందుకు సమయం ముగిసిందని చెప్పారని, అయితే ఇటీవల 26మంది కార్మికులను నేరుగా ఆప్కాస్‌లో చేర్చారని వివరించారు. కోవిడ్ కార్మికులను ఆప్కాస్‌లో చేర్చేందుకు నిబంధనలు పేరు చెబుతున్న ఉన్నతాధికారులు 26మంది కార్మికులను మాత్రం ఎలా నేరుగా ఆప్కాస్‌లో చేర్చారని ప్రశ్నించారు. గత నాలుగేళ్లుగా కార్పొరేషన్‌ను నమ్ముకొని పనిచేస్తున్న కోవిడ్ కార్మికులకు అన్యాయం చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. ప్రస్తుతం పనిచేస్తున్న కార్మికులను ఎవరిని విధులనుంచి తొలగించరాదని కోరారు. తగిన కారణాలు, ముందుస్తు సమాచారం లేకుండా కార్మికులను విధుల నుంచి తొలగిస్తే ఉద్యమిస్తామని చెప్పారు. చనిపోయిన కార్మికుల బదులు వారి కుటుంబ సభ్యులను విధుల్లోకి తీసుకోవాలని కోరారు. పారిశుధ్య కార్మికులు పనిచేసేందుకు సరైన పని ముట్లు లేవని, పనిముట్లు లేకుండా కార్మికులు విధులు ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. ఈసందర్భంగా హెల్త్ ఆఫీసర్ మాట్లాడుతూ కోవిడ్ కార్మికుల పెండింగ్ వేతనాలు రెండు రోజుల్లో ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారు. కార్మికులకు అవసరమైన పని ముట్లు సమకూర్చేందుకు టెండర్లు పిలిచారని, త్వరలోనే అన్నీ పరికరాలు సమకూరుస్తామని చెప్పారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు బాలకృష్ణ, విజయమ్మ పాల్గొన్నారు.